VISALAANDHRA, VIJAYAWADA -4 Phone 376 ● ● ● Regd No. H-203

# విశాలాంధ్ర

సం॥ 1925

సంపుటి 14 సంచిక 332 ] విజయవాడ • 17-2-1965 బుధవారం [ 4 పేజీలు 8 పై.

మీకిష్టమైన నూనెలోనూ నానబెట్టుడు
కాష్మీర్-కుసుం
• కేశములను పెరిగించును అకాలనెరసువూనును.
చీరుమ ఉపద్రవములకు సాంటులక్స్ చీరుమ అపాయములకు
"కొత్త" శ్రేష్ఠమైన ఉదువర్తులు, సువాసనలు ఉప్పువర్తన్ పౌడర్లు
నంజరాగుడు వంధ్యపొడి & అపూర్వ ఔషధములు • •
మా స్టాకిస్టులుగా నుండుటకు మీ కిష్టమేనా

## నెల్లూరు ఘటనలను రెచ్చగొట్టిన 20 మంది తమిళుల అరెస్టు

హైద్రాబాద్ ఫిబ్రవరి 16

నిన్న నెల్లూరులో జరిగిన ఘటనల సందర్భంలో తమిళనాడుకు చెందినట్లు చెప్పబడే 20 మందిని పోలీసులు నే డిక్కడ అరెస్టు చేశారు. హిందీ సమస్యపై వీరు నెల్లూరులో అల్లరను రేపదీసుడానికి ప్రత్యేకంగా వచ్చినట్లు అనుమానించబడు తూంది. పట్టణంలో మరో 40 మందిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. వీరు పోటీ కమ్యూనిస్టు పార్టీకి చెందినవారని పోలీసులు అంటున్నారు. (యు. పి.)

# భాషా వివాద సమస్యపై వెంటనే అఖిలపక్ష సమావేశం అవసరం

## రాష్ట్రప్రభుత్వానికి శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు సూచన

## నెల్లూరులో జరిగిన ప్రదర్శనలు, పోలీసుల కాల్పులు విచారకరమని ప్రకటన

### నెహ్రూ హామీని చట్టబద్ధంచేయాలని రాష్ట్రంలో అధికారభాషగా తెలుగును వెంటనే ప్రవేశపెట్టాలని ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

భాషా వివాదం ఫలితంగా యేర్పడిన సమస్యను, దీని ఫలితంగా రాష్ట్రంలో యేర్పడిన అశాంతి, ఆందోళన పరిస్థితులను చర్చించి ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి ఆంధ్ర ప్రభుత్వం వెంటనే అన్నిపార్టీల నాయకులతో ఒకసమావేశాన్ని జరపాలని శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడొక ప్రకటన చేశారు.

ఈ సమావేశంలో రూపొందించిన పరిష్కారం ప్రాతిపదికపై, రాష్ట్రంలో ఏర్పడిన ఉద్రిక్తతను తగ్గించి, ప్రశాంత పరిస్థితులను ఏర్పరచడానికి, ప్రజల ఉద్వేగ భావాలను చల్లబరచడానికి అన్నిపార్టీలకలిసి సంయుక్తంగా ప్రచార పుద్యమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో సమ్ముఖ్యంగా నెల్లూరులోను జరిగిన ప్రదర్శనలకు శ్రీ పిల్లలమర్రి విచారం వెలిబుచ్చారు. నెల్లూరులో పోలీసులు కాల్పులు జరిపినందుకు, ఇద్దరు మరణించినందుకు కూడా ఆయన విచారం వెలిబుచ్చారు.

కాల్పులు జరపడం, లాఠీఛార్జి చేయడం ప్రజలలో నిజంగా ఏర్పడిన అనుమానాలకు సందేహాలకు ఎన్నడూ పరిష్కారమార్గం కానేరదని అన్నారు.

ఈ భాషా వివాదాన్ని పరిష్కరించాలంటే రాష్ట్రంలో అధికార భాషగా వెంటనే తెలుగును ప్రవేశపెట్టాలి. హిందీని హిందీయేతర ప్రాంతాలవారు అంగీకరించేటంత వరకు ఇంగ్లీషును వ్యవహారభాషగా ఉంచాలన్న నెహ్రూ హామీకి ఏదోవిధమైన చట్టరూపం కల్పించడం అవసరం అని శ్రీ పిల్లలమర్రి ఉద్ఘాటించారు

పాటు ఈ ప్రాంతీయ భావనను కూడా సరి సమానంగా అభివృద్ధి చేయాలనీ ఇండిపెండెంటు శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడిక్కడ అన్నారు.

"కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఎంతో ధైర్యంతో రాజీనామా యిచ్చి పరిస్థితి మరింత విషమంగాకుండా చేశారనీ, అందుకు ఆయనను అభినందించాల్సి ఉంటుందని ఆయన అన్నారు

ప్రస్తుత యథాతథస్థితి మరొక అయిదు వదేళ్ళపాటు కొనసాగడం అవసరమని ఆయన అన్నారు. ఈలోగా అన్ని ప్రాంతీయ భావనలను సరిసమానంగా అభివృద్ధి చేయాలనీ అప్పుడు పరిపాలన చాలా సౌమ్యంగా సాగగలదని అన్నారు.

### హింసా చర్యలు సమస్యలను పరిష్కరించలేవు

ప్రధానిశాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

భారత శేషంలోగానీ, మరెక్కడ కైనాగానీ, హింసాచార్యలకు పూనుకోవడంవల్ల సమస్యలు పరిష్కారం కాకూడదని ప్రధాని శ్రీ శాస్త్రి నే డిక్కడ ప్రకటించారు

భాషా సమస్యపై మద్రాసులో జరుగుతున్న ఆందోళనను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించి, కల్లోలం ప్రజలను అక్షస్థానాలకు గురి చేస్తుందన్నారు.

'భారత దేశం - అరబ్ ప్రపంచం' అన్న అంశంపై గోష్ఠిని ప్రారంభిస్తూ ప్రధాని పైవిధంగా చెప్పారు.

### ప్రధానిశాస్త్రితో సుబ్రహ్మణ్యం అలగేశన్‌ల భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

భాషా వివాదంపై రాజీనామా సమర్పించిన కేంద్రమంత్రులు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ అలగేశన్‌లు నేడుదయం ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని మాట్లాడారు. సంభాషణల గురించి, శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించడానికి విరాకరించారు. "మీ నిర్ణయాన్ని పునరాలోచించుకుంటున్నారా?" అని అడిగిన ప్రశ్నకు కూడా ఆయన ఎట్టి సమాధానం యివ్వలేదు.

శ్రీ సుబ్రహ్మణ్యం నేడు శ్రీ కామరాజ్‌ను కూడా ఇక్కడ కలుసుకున్నారు.

### సత్వర చర్యలు తీసుకోవాలని శ్రీ వావిలాల

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

రాష్ట్రంలో అధికార భాషలుగా ఆయా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టాలనీ హిందీతో

## 'రెండుచైనాల' వాదనకు భారత్ విముఖత

### చైనా ప్రభుత్వానికి లేఖలో మరొకసారి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

భారతదేశం రెండు చైనాల సిద్ధాంతాన్ని యేనాడూ ఆమోదించలేదు అలా అని చైనా ప్రభుత్వం పదే పదే ఆరోపించడం భారతదేశంపై వారి ఆక్రమణనే వ్యక్తంచేస్తున్నది అని భారతప్రభుత్వం శుక్రవారం నాడు చైనా ప్రభుత్వానికి రాసిన లేఖలో మరోసారి స్పష్టం చేసింది

"విచిత్ర మేమంటే, చైనా ప్రభుత్వం, తైవాన్‌ను గురిస్తున్న అనేకదేశాలతో రాజకీయ సాంస్కృతిక సంబంధాలను నెరపుతూవుంది." అని యీ లేఖలో చెప్పబడింది.

భారత ప్రభుత్వం "రెండు చైనాల" సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నదంటూ డిసెంబర్ 28 న తేదీన సంపిన ఒక అసమ్మతి లేఖకు జవాబుగానే యీలేఖ రాయబడింది.

అసియా, ఆఫ్రికా అండాల్లోని 50 పైగా దేశాలు తైవాన్ ప్రభుత్వంతోనే దౌత్యసంబంధాలు కలిగివున్నవనే విషయాన్ని ప్రస్తావించి "ఈవిషయంలో చైనా ప్రభుత్వ మనోభావాలను అర్థం చేసుకోగలం. అయితే తైవాన్‌తో యెలాంటి సంబంధాలు పెట్టుకోకుండా వున్న భారతదేశం పైనే వా రెండు కిలాంటి సిద్ధాంతాలకి పాల్పడుతున్నారో బోధపడకుండా వుంది' అని భారత ప్రభుత్వం ఆ లేఖలో చెప్పింది. "భారత ప్రభుత్వం అమెరికా అణ్వస్త్రాలమగాడాలింగనం చేసుకుంటున్నది. 'అమెరికా సామ్రాజ్యవాదానికి లోంగి సహాయం కోసం దేవుళ్లాడుతున్నది అంటూ చైనా ప్రభుత్వం వేసిన 'నిందల'ను ప్రస్తావించి ఇలాంటి అసభ్యపు భాషను ప్రపంచం హర్షించబోదని యీ లేఖ తెలియజేసింది.

"భారత దేశ అణ్యస్త్ర విధానం అతి విస్పష్టంగానే వుంది. అందుకు చైనాప్రభుత్వం కల్పించే 'అపవ్య' వాఖ్యానాలకు ఎవరూ మోసపోలేదు.

"అణ్యస్త్రాలను సంపాదించడంద్వారా చైనా దాదుంగ్ సూత్రాలను ఉల్లంఘించింది

"భారత ప్రభుత్వం అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకోసం, మానవశ్రేయస్సానికి మాత్రమే వినియోగించాలనే విధానానికి కట్టుబడివుంది. ఈ విషయంలో చైనా - భారత ప్రభుత్వ విధానాలకు పొంతన లేదు, అని యీ లేఖ తెలియజేసింది.

### రాష్ట్రపతితో శ్రీ కామరాజ్ భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

రాష్ట్రపతి రాధాకృష్ణను కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేటి ఉదయం కలుసుకొని గంటసేపు సంభాషణలు జరిపారు.

### మద్రాసు నుండి ఉత్తరానికి ప్రయాణించే రైళ్ల రాకపోకలు

మద్రాసు, ఫిబ్రవరి 16

నెల్లూరు రైల్వే స్టేషనుకు హిందీ వ్యతిరేక ప్రదర్శకులు నిప్పు పెట్టిన కారణంగా నిన్నటినుండి అనివేయబడిన ఉత్తర ప్రాంతాలకు వెళ్ళేరైలుబళ్ళన్నీ తిరిగి ప్రయాణించటం నేడు ప్రారంభించాయి.

మద్రాసుస్టేషన్‌నుండి ఉదయం 9-20గంటలకు బయలుదేరే హౌరా ఎక్స్‌ప్రెస్ అరగంట ఆలస్యంగా బయలుదేరింది. వేకువజామున బయలుదేరవలసిన గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ గం॥ 1-30 ని॥ ఆలస్యంగా బయలుదేరింది.

ఢిల్లీ జనతా, సదరన్ ఎక్స్‌ప్రెస్ సరియైన కాలానికే బయలుదేరుతున్నాయి.

### కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఫిబ్రవరి 17 న

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సర్వసభ్య సమావేశం కేంద్ర ప్రభుత్వ భాషా విధానాన్ని గురించి చర్చించేందుకు ఫిబ్రవరి 17 న సమావేశం కానున్నది. అదేరోజున పార్లమెంటు బడ్జెట్ సమావేశం ప్రారంభమౌతుంది.

## పలుదేశాల్లో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

### ఉత్తరవియత్నాంపైదురాగతాలకునిరసన

జకార్తా, ఫిబ్రవరి 15

ఉత్తర వియత్నాంపై అమెరికా జరుపుతున్న దురాక్రమణ దర్యలకు నిరసనగా వేలాది ఇండోనీషియన్ పౌరులు నే డిక్కడ అమెరికా సాంస్కృతిక కార్యాలయ భవనం ముందు పెద్ద ప్రదర్శన జరిపారు.

ఆ ప్రదర్శన జరిగిన వెంటనే ఇండోనీషియా ప్రభుత్వం ఆ కార్యాలయంలోని గ్రంథాలయాన్ని "తాత్కాలికంగా" స్వాధీనం చేసుకున్నది. అందులో 80 వేలకు పైగా గ్రంథాలున్నవి.

ఆ కార్యాలయాధికారి యిందుకు నోటి మాటగా తన అసమ్మతిని తెలియజేశాడు

ప్రదర్శనకు ముందు విద్యార్థులు ఆ భవనం పైన ఇండోనీషియా జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించారు.

"ఇది ఇండోనీషియా ప్రజల ఆస్తి"అని ప్రదర్శకులు ఆ భవనం గేటు ముందు ఒక పెద్ద ప్రకటన అంటించి వెళ్ళిపోయారు.

ప్రదర్శన జరుగుతుందని తెలియగానే ఆ కార్యాలయంలోని అమెరికా సమాచారశాఖ అధివతి గ్రంథాలయాన్నీ, కార్యాలయం గేటునూ మూయించి వేశాడు. అమెరికా జాండాను దించివేసి భద్రంచేశాడు. ఉద్యోగులందరినీ యింట్లకు పంపివేశాడు.

ఇండోనీషియా ప్రభుత్వం గత ఆగస్టులోనే జోగ్జాకార్తా, సురబాయా, మకాసర్ లలోని అమెరికన్ సాంస్కృతిక కేంద్రాలను స్వాధీనం చేసుకుంది.

#### సైగోన్‌లో

కీన్యా రాజధాని నైరోబీలో వందలాది విద్యార్థులూ, పౌరులూ, స్థానిక అమెరికన్ దౌత్యకార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు. కాంగోలో అమెరికన్ జోక్యాన్ని నిరసిస్తూ ఆ కార్యాలయాధిపతికి ఒక మెమొరాండం యిచ్చారు.

"అమెరికన్లూ - ఇండ్లకు పోండి" అంటూ ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

#### కలకత్తాలో

ఉత్తరవియత్నాంపై అమెరికా దురాక్రమణ దర్యలను నిరసిస్తూ కమ్యూనిస్టుపార్టీ, పోటీ పార్టీలలోసహా కీ అతివాద పార్టీల నాయకత్వాన ఫిబ్రవరి 9 న పెద్దప్రదర్శన జరిగింది. శ్రీయుతులు విశ్వనాథ్ ముఖర్జీ, జ్యోతి బాసులతో సహా ఆయా పార్టీల ప్రతినిధులంతా అమెరికా వాడు వియత్నాంనుండి వైదొలగాలని కోరుతూ, స్థానిక అమెరికన్ కాన్సిల్‌కు ఒక సమష్టి విజ్ఞాపన అందించారు.

#### పలుదేశాల్లో

న్యూయార్క్‌లోని ఐ. రా. న. ప్రధాన కార్యాలయం ముందూ, పాక్ ప్రాన్సిస్కో నగరంలోనూ, ఇటలీ, నార్వే, ఫ్రాన్స్ మొదలైన దేశాల రాజధానుల్లోగూడా ఉత్తర వియత్నాంపై అమెరికా దుండగాల్ని నిరసిస్తూ యీ రోజున పెద్ద ప్రజా ప్రదర్శనలు జరిగాయి.

## అమెరికాకు జపాను మొండి చెయ్యి

### వియత్నామ్ యుద్ధంలో సహాయం చేయడానికి నిరాకరణ

టోక్యో, ఫిబ్రవరి 15

ప్రస్తుతం వియత్నామ్‌లో ఏర్పడిన పరిస్థితి పెద్ద యుద్ధంగా మారినప్పటికీ జపాన్, అమెరికాకు సైనికంగా సహాయం చేయబోదని, జపాన్ ప్రధాని ఈసాకుసాటో నే డిక్కడ ప్రకటించారు.

నేడిక్కడ విదేశీ ప్రెస్‌క్లబ్‌వారు ఏర్పాటు చేసిన ఒక విందు సందర్భంలో ప్రధాని పాలో మాట్లాడుతూ పైవిధంగా ప్రకటించారు.

జపాన్ అమెరికా దేశాల మధ్య జరిగిన రక్షణ ఒప్పందం ప్రకారం, వియత్నామ్ సందర్భంలో అమెరికాకు జపాన్ ప్రభుత్వం సైనికసహాయం చేయవలసివుంటుందని మీరు భావిస్తున్నారా అని ఒకరు ప్రశ్నించగా ప్రధాని సాటో అందుకు సమాధానం చెబుతూ, ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం జపాన్‌లో అమలు చేయబడిన యుద్ధరహిత రాజ్యాంగ దన్నుని కి తాను కట్టుబడి వుంటామనీ, కాబట్టి జపాన్ అమెరికాకు సైనిక సహకారంచేసే సమస్యలేదని అన్నాడు.

### మాస్కోలో కొసిగిన్

మాస్కో, ఫిబ్రవరి 15

సోవియట్ ప్రధాని కొసిగిన్ ఉత్తర వియత్నాం, ఉత్తర కొరియా, పర్యటనలను పూర్తి చేసుకొని నే డిక్కడికి తిరిగి వచ్చారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్, రక్షణమంత్రి మార్షల్ రోడియాన్ మాలినోవ్స్కీ, మొదలయిన పార్టీ, ప్రభుత్వ ప్రముఖులు, మాస్కో విమానాశ్రయంలో కొసిగిన్‌కి స్వాగతమిచ్చారు. మాస్కోలోని చైనా రాయబారి పాన్ ట్సులి కూడా, స్వాగత మిచ్చినవారిలో ఉన్నారు.

#### తొలివార్తలు

సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్ తన పరివారంతో నేడు వ్లాడివోస్టాక్ నుండి మాస్కోకు విమానంలో బయలుదేరారు.

ఉత్తర కొరియాలో వర్యటించి విస్మనే కొసిగిన్ వ్లాడివోస్టక్ వచ్చారు.

పదకొండురోజుల క్రితం వారు మాస్కో నుండి బైలుదేరారు. పెకింగ్‌లో ఒక రాత్రి గడిపి ఉత్తర వియత్నాం వెళ్ళారు. అక్కడ నుండి ఉత్తర కొరియాకు వెళ్ళారు.

ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్‌యాంగ్‌నుండి బయలుదేరే ముందు కొసిగిన్ ఒక ప్రకటనచేస్తూ సోవియట్ యిరవయ్యవ శతాబ్దానికి చెందిన మూడు దేశాలలో తమ పర్యటన ప్రయోజనాన్ని ఆయన వివరించారు. "సోషలిస్టు, కమ్యూనిస్టు వ్యవస్థాపన కృషిలోనూ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలోనూ సమైక్యతా సాధన" అనేదే ఆ ప్రయోజనం అని ఆయన అన్నాడు.

సోవియట్ నాయకులతో తమ నాయకులు జరిపిన సంప్రదింపులలో అసియాఖండం సామ్రాజ్యవాద దురాక్రమణ ఫలితంగా ఉత్పన్నమైన సమస్యల విషయంలో సంపూర్ణమైన ఏకీభావం వ్యక్తమైందని ఉత్తరకొరియా వార్తా సంస్థ ప్రకటించింది.

### కాంగోలో అమెరికా దురాక్రమణ చర్య ఫలితంగా

కంపాలా, ఫిబ్రవరి 15

మాజీ సైనికులందరూ కూడా సైనిక ప్రధాన కార్యాలయంవద్దకు వెంటనే హాజరు కావలసిందిగా ఉగాండా సైనికాల నేడు రేడియోద్వారా ఉత్తరువు ప్రకటించింది.

కాంగోలో షోంబే ప్రభుత్వం తరఫున పని చేస్తున్న అమెరికా యుద్ధవిమానాలు ఇటీవల సరిహద్దును అతిక్రమించి ఉగాండా గ్రామాలపై బాంబులు కురిపించాయి. సైనికాలకు నేడు జారీచేసిన ఉత్తరువుకు ఈ ఘటనతో సంబంధం వున్నదని అనుకున్నారు.

## నెల్లూరు రైలు స్టేషన్ పైదాడిచేసిన ప్రదర్శకులపై పోలీసు కాల్పులు

### ఇద్దరి మరణం, ముగ్గురికి గాయాలు: సౌత్ స్టేషన దగ్ధం, నగరంలో కర్ఫ్యూ

నెల్లూరు, ఫిబ్రవరి 15

నెల్లూరు నార్త్ రైల్వేస్టేషన్‌పై దాడిచేసిన హిందీ వ్యతిరేక ప్రదర్శకులపై నేడు పోలీసులు కాల్పులు జరపగా, ఇద్దరు మరణించారు. మరో ముగ్గురికి గాయాలు తగిలాయి.

తరువాత ప్రదర్శకులు నెల్లూరు సౌత్‌స్టేషన్‌కు నిప్పంటించి, ఆస్తులను ధ్వంసంచేశారు. పోసాఫీసుపైకూడా దాడిజరిగింది. రైళ్ళ రాకపోకలు నిల్చిపోయాయి. మద్రాసు - ఢిల్లీ డీలక్స్ రద్దుచేసినట్లు అధికారులు ప్రకటించారు. పట్టణంలో నేటిరాత్రి కర్ఫ్యూ విధించారు.

హిందీకి వ్యతిరేకంగా నేడు నగరంలో పూర్తిగా హర్తాళ్ జరిగింది. వివిధ విద్యాసంస్థలలోని విద్యార్థులందరు సమ్మెచేశారు.

దీనికి ముందు నెల్లూరు రైల్వేస్టేషన్‌వద్ద కూడిన జన సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగం జరిపారు.

రైల్వే లైనుమీద గుమికూడిన వేలాది మంది ఆందోళన కారులు అప్పుడు అక్కడికిచేరిన బిట్రగుంట, గూడూరు లోకల్ ప్యాసెంజరు రైలుపై రాళ్ళుదువ్వి రైలు పెట్టెల అద్దాలన్నింటినీ పగులగొట్టారు.

దీని ఫలితంగా రైల్వే అధికారులు మద్రాసు వైపుకువెళ్ళే రైళ్ళన్నింటిని బిట్రగుంటలోనూ, ఉత్తరం వైపువెళ్ళే రైళ్ళను గూడూరులోను నిలిపివేశారు.

శాంతిభద్రతల రక్షణ నిమిత్తం హోంగార్డులు, యస్. పి. పి. దళాలతో సహా ప్రభుత్వం పోలీసుబలగాన్నంతటినీ కేంద్రీకరించింది.

#### విద్యార్థులకు సంబంధంలేదు

రైల్వేస్టేషన్ వద్దకి ఊరేగింపులో చేరవలసినదిగా విద్యార్థినాయకులు అక్కడ చేరిన వారికి విజ్ఞప్తి చేసినప్పటికీ ఉపయోగం లేకపోయింది. వేలాది మంది గుంపుగా నెల్లూరు సౌత్ స్టేషన్‌వైపుగా కదలి వెళ్ళారు. పరిస్థితి ఉద్రిక్తంగా తయారైంది. ప్రదర్శకులు వెల్లూరుసౌత్‌స్టేషన్‌కునిప్పు అంటించారు.

ప్రదర్శకులు సౌత్‌కాబిన్ తీగలను తెగగొట్టారు. విడిగావున్న రైలుపట్టాలను రైలు లైనుకు అడ్డంగావదలివేశారు. స్టేషన్‌లోని గడియారాన్ని, పుస్తకాలషాపునుధ్వంసంచేశారు. దక్షిణపు లెవల్ క్రాసింగ్ వద్దనున్న టోల్ హౌస్‌నుకూడా ధ్వంసంచేశారు.

పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడానికి ముందు ప్రదర్శకులు రాళ్ళు దువ్విన ఫలితంగా ఇద్దరు పోలీసులు గాయపడ్డారని చెప్పబడుచున్నది.

#### డీలక్స్ ఎక్స్‌ప్రెస్ రద్దు

నెల్లూరు సౌత్ స్టేషన్‌ను తగులబెట్టిన ఫలితంగా నేడు పొయంత్ర. 4 గంటలకు మద్రాసులో బయలుదేరవలసిన మద్రాసు ఢిల్లీ డీలక్స్ ఎక్స్‌ప్రెస్‌ను నేడు రైల్వే అధికారులు రద్దుచేశారు.

#### హర్తాళ్

"కేంద్ర ప్రభుత్వం హిందీయేతర ప్రాంతాలపై హిందీని బలవంతంగా రుద్దినందుకు నిరసనగా, నేడు నెల్లూరు పట్టణంలో

(మిగతా 8 వ పేజీలో)

## దీక్ష విరమణకు భావే నిరాకరణ

### నెల్లూరు ఘటనల ఫలితంగా

పౌనార్ (వార్ధా), ఫిబ్రవరి 16

నెల్లూరు ఘటనల ఫలితంగా విరాహారదీక్ష విరమించటానికి భావే నేటి ఉదయం నిరాకరించారు. మద్రాసు రాష్ట్రంలో భాషా సమస్య కారణంగా జరిగినవిషాద ఘటనలకు నిరసనగాగత శుక్రవారంభావే నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఆయన ఆరోగ్యపరిస్థితి బాగా వున్నప్పే కన పడుతున్నా, ఆయనదాలా బలహీనంగా వున్నారని ఆయన సన్నిహితులు చెప్తున్నారు:

కొద్దికాలంపాటు హిందీ వ్యతిరేక కాందోళనను ఎరిగీరించి ఆ ఎమ్మట నిరాహారదీక్షను కొనసాగించేదీ లేదనీ నిర్ణయించుకుంటానని శ్రీ భావే కేంద్ర హోం మంత్రి శ్రీ జి. యల్. నందాకు నిన్న చెప్పారు

నేటి ఉదయం శ్రీ వినోబా గత రాత్రి నెల్లూరులో జరిగిన ఘటనలను వార్తా పత్రికల ద్వారా, రేడియోద్వారావివరంగా తెలుసుకున్నారు

పార్లమెంటు సభ్యులు శ్రీ కాకా కాలేల్కర్ గాంధిజీ అధ్యక్షులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ గారు నిన్న ఇక్కడకువచ్చి నిరాహార వ్రతం విరమించేందుకు వినోబాను ఒప్పించేందుకు ప్రయత్నించారు. ఆయనతో కొద్దిసేపు సంభాషణలు జరిపారు.

తర్వాతవినోబాభావే ఈవిధంగాప్రకటించారు.

"దౌర్జన్య దర్యలు, హింసాకాండ ఇంకా

(మిగత 8వ పేజీలో)

## ప్రశాంతంగా ఉండవల్సిందిగా ఆంధ్ర ముఖ్యమంత్రి విజ్ఞప్తి

### నెల్లూరు ఘటనలకు విచార ప్రకటన

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

హిందీ వ్యతిరేక ఆందోళన పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎట్టి ఉద్రేకాలకులోనూ కావలదనీ అన్నిచోట్లా ప్రశాంతంగా ఉండి రాష్ట్రప్రతిష్ఠను కాపాడవలసిందనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

నెల్లూరులో జరిగిన ఘటనలకు ఆయన విచారం వెలిబుచ్చుతూ ఆ ఘటనల కారకులు ఎవరో తక్షణం విచారణ జరపవలసిందిగా తాను ఉత్తర్వులు జారీ చేశానని అన్నారు.

నెల్లూరులో జరిగిన ఘటనలకు దుండగులే కారకులనీ విద్యార్థులుమాత్రంకారనీ, ఈఘటనలకుముందు విద్యార్థులు ప్రదర్శనలు మాత్రమే జరపారనీ అన్నారు

పత్రికా విలేకరులతో శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తనకుడు దగుమ నెల్లూరువిద్యార్థులను కొట్టిన సందర్భంకూడ, తెలియవచ్చిందని అన్నారు.

"భాషా వివాదం సమసిపోయింది ఈ సమస్యను అన్నదే పరిశీలించుకున్నాము. ఢిల్లీలో జరుగుతున్న ముఖ్యమంత్రుల సమావేశం మా సూచనలను అంగీకరించుతుందనడంలో సందేహంలేదు"అని అన్నారు.

మద్రాసులో ఆందోళన దల్లబడిన పరిస్థితి ఇప్పుడు ఆంధ్ర ప్రాంతంలో ఈ ఆందోళనలేవడం ఆశ్చర్యంగా ఉందనిఅన్నారు

మద్రాసు రాష్ట్రంలోని విద్యార్థులు ఆంధ్ర ప్రాంతంలోని విద్యార్థులకు పోస్టుద్వారాగాజులు పసుపు, కుంకుమ"పంపించి ఆంధ్ర విద్యార్థులు మగటిమిచూపి అల్లర్లు లేవదీయాలని రెచ్చగొట్టినట్లు తనకు తెలియవచ్చిందనీ, అనంతపురంలో విద్యార్థులకు ఇటువంటి పార్శిల్ పంపిందట్లేదని అన్నారు.

భాషాసమస్యపై తన అభిప్రాయాన్ని ఇప్పటికే వెల్లడించానని, నిజానికి దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులందరి అభిప్రాయం కూడా అదేనని అన్నారు.

వినోబాభావే త్రిసూత్ర వ్రతకానికి తాను ఆమోదం తెలిపినట్లు బ్రహ్మానందరెడ్డి తెలియచేశారు

## పంచాయితీలకే భూమిశిస్తు యావత్తు కేటాయించేసమస్య

### ప్రభుత్వం పరిశీలించనున్నదని రాష్ట్ర మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య వివరణ

('విశాలాంధ్ర విలేకరి')

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

పంచాయతీల ఆదాయాలను పెంపుదల చేసే నిమిత్తం భూమిశిస్తు యావత్తు పంచాయతీలకే యిచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ఎమ్. ఎన్ లక్ష్మీ నరసయ్య నే డిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

డాక్టరు లక్ష్మీనరసయ్య, పదిమంది అధికారులు, అనధికారులతో కలిసి పదిరోజుల పాటు మహారాష్ట్ర, గుజరాత్‌లలో పంచాయతీ రాజ్య పరిపాలన ఏ విధంగా సాగుతుందో పరిశీలించివచ్చారు. తమపరిశీలనగురించు శ్రీ లక్ష్మీ నరసయ్య మంత్రివర్గానికి ఒక వివేదికను త్వరలో సమర్పిస్తాడు. (శ్రీ లక్ష్మీనరసయ్య విలేకరులకు ఇంకా ఇలా తెలియజేశారు :

"మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలలో పంచాయతీ రాజ్య పాలనలో అవలంబించుతున్న కొన్ని విధానాలను, మనం అర్థం చేసుకోవడం, మనకు అనుగుణమార్చి అనుసరించుకొనడం ప్రయోజనకరమేనని నాఅభిప్రాయం.

పంచాయతీలే భూమిశిస్తు వసూలుచేయడం, యావత్తు భూమిశిస్తును పంచాయితీలకు పంచాయితీ సమితులకు కేటాయించడం, జిల్లాలోని వివిధశాఖల అధికారులను జిల్లాపరిషత్తు అధికారం క్రిందకు తీసుకురావడం మున్నగు విషయాలను పరిశీలించవలసి వుంటుందనిఅన్నారు.

మేము పర్యటించిన జిల్లాల్లో పంచాయతీ రాజ్య సంస్థల పరిపాలనా వ్యవహారాలలోజిల్లా కలెక్టరు ప్రమక్తి ఎక్కువలేదు. అభివృద్ధి కార్యక్రమాలపాలకు సంబంధించి సంతపరకు జిల్లా అధికారులందరూ జిల్లా పరిషత్తు అధికారానికి లోబడి పనిచేస్తున్నారు.

మనరాష్ట్రంలో జిల్లా పరిషత్తుకు ఒక

(మిగతా 8 వ పేజీలో)

## ఉగాండాలో సైనిక సమీకరణ

### అమెరికా దురాక్రమణ చర్య ఫలితంగా

కంపాలా, ఫిబ్రవరి 15

మాజీ సైనికులందరూ కూడా సైనిక ప్రధాన కార్యాలయంవద్దకు వెంటనే హాజరు కావలసిందిగా ఉగాండా సైనికాల నేడు రేడియోద్వారా ఉత్తరువు ప్రకటించింది.

కాంగోలో షోంబే ప్రభుత్వం తరఫున పని చేస్తున్న అమెరికా యుద్ధవిమానాలు ఇటీవల సరిహద్దును అతిక్రమించి ఉగాండా గ్రామాలపై బాంబులు కురిపించాయి. సైనికాలకు నేడు జారీచేసిన ఉత్తరువుకు ఈ ఘటనతో సంబంధం వున్నదని అనుకున్నారు.

### మద్రాసులో పోలీసులకు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు

మద్రాసు, ఫిబ్రవరి 15

హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంలో కల్లోలాలను అణచడానికి సమర్థవంతంగా పనిచేసినందుకు రాష్ట్రంలోని పోలీసు అధికారులకు జవాన్లందరికీ అడ్వాన్సు ఇంక్రిమెంట్లు ఇస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. దీనివల్ల రాష్ట్రప్రభుత్వానికి అదనంగా రు. 3 కోట్ల 50 లక్షల రూపాయలు వ్యయమవుతుంది.

సంస్థ ప్రకటించింది.

### చైనా నాయకులకు సందేశం

కొసిగిన్ మాస్కో తిరిగివెళ్ళా, చైనా ప్రధాని చౌఎన్‌లై పేర ఒక సందేశం పంపాడు. "సోవియట్ సమాజ నిర్మాణకృషిలో మీకు విజయాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాం. మన ఉభయదేశాలమధ్య మైత్రీ సహకారాలు పెంపొందగలవు, పటిష్ఠం కాగలవు." అని ఆ సందేశంలో చెప్పినట్లు టాస్ ప్రకటించింది.

కాకినాడ సీమీనంలో రెండులక్షల రూపాయల అప్పుతో ఒక గాజు ఫ్యాక్టరీ నిర్మితమౌతుంది.

విశాలాంధ్ర

# ప్రమాదకరమైన జాగు

హిందీ సమస్యపై దక్షిణాది ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవటంలో కేంద్ర ప్రభుత్వం ఈ నాటికీ ప్రమాదకరమైన ఆలస్యాన్ని జాగును ప్రదర్శిస్తున్నది.

ఈ ధోరణి పరిణతంగా హిందీ వ్యతిరేక ఉద్యమం దక్షిణాదిలో తిరిగి ప్రజ్వరిల్లేందుకు తావేర్పడుతున్నది

మద్రాసు రాష్ట్రంలో పరిస్థితులు కొంత అదుపులోకి వచ్చినప్పటికీ ఉద్రిక్తవాతావరణం తగ్గిందని భావించడానికి వీల్లేదు.

ఈలోగా ఆంధ్రలో పెక్కు పట్టణాలకు హిందీ వ్యతిరేక ఉద్యమం వ్యాపించింది. నెల్లూరులో. ప్రదర్శనలు, హర్తాళ్లతో ప్రారంభమైన ఉద్యమం, రైలుస్టేషన్‌పైన, పోస్టాఫీసులపైన దాడితో అంతమైంది. లాఠీదారి, బాష్పవాయు ప్రయోగం తుపాకీ కాల్పులవరకూ పోలీసులు వెళ్ళినందున ఇద్దరు వ్యక్తులు మరణించారు

అనంతపురం, కర్నూలు, కాకినాడ, తదితర ప్రాంతాలకుకూడా ఈఆందోళన వ్యాపించింది

భాషా సమస్యపై ప్రధాని నెహ్రూ లోగడ ఇచ్చిన వాగ్దానాలకు చట్టబద్ధ హామీ ఇవ్వాలనే కోర్కె సర్వత్రా వ్యక్తమౌతున్నది దక్షిణాదికి చెందిన ముఖ్యమంత్రులు ఇదే భావంతో ఉన్నారు కేంద్ర మంత్రివర్గంనుండి రాజీనామా ఇచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యం కూడా ఇదేకోర్కె వెలిబుచ్చారు

కాని ప్రధాని శాస్త్రి గత వారం చేసిన రేడియో ప్రసంగంలో నెహ్రూ హామీలను తుచ తప్పక పాటిస్తామని పదే పదే చెప్పినప్పటికి. చట్టబద్ధ హామీ ఇస్తామనే మాట మాత్రం లేదు.

ప్రకటనలకు, ఆచరణకు ఏ మాత్రం సంబంధం లేకపోవటం, పరస్పర విరుద్ధంగాకూడా వుండటం ఇతర అన్ని సమస్యలపై వలెనే, భాషా వివాదంలో సైతం కేంద్ర ప్రభుత్వవిధానంగావుంది ఈకారణం వల్లనే, కేంద్రప్రభుత్వ ప్రకటనలను, ప్రధాని శాస్త్రి వాగ్దానాలను సైతం దక్షిణాది ప్రజలు విశ్వసించే స్థితిలో లేదు

ఈ నెల 23, 24 తేదీలలో ముఖ్యమంత్రుల సమావేశం ఢిల్లీలో జరుగనున్నది ఆ సమావేశంలో ఈ సమస్యను సమగ్రంగా చర్చిస్తామని మాత్రం ప్రధాని అంటున్నారు,

భాషా వివాదం ఇంతటి వికృత రూపం ధరించడానికి మొత్తం కేంద్ర కాంగ్రెసు నాయకత్వం, ప్రదర్శించిన అలసత్వమూ కాంగ్రెసు నాయకులలోని ముఠాతగాదాలు కూడా కారణం.

జనవరి 26 న హిందీ అధికార భాషగా ప్రకటించేవిషయమై అంతకు ముందే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆమోదించారు. ఆ ప్రకటన చేయటం ద్వారా దక్షిణాది ప్రజలలో ఎట్టి అనుమానులు రేకెత్తకూడదో, ఆ అనుమానాలను డి యం కె లాంటి పార్టీలు ఎలా వినియోగించుకో గలుగుతాయో అనే ఆలోచన వారికి కలుగలేదు, కనీసం దక్షిణాదికి చెందిన ముఖ్యమంత్రులు కూడా ఈ అంశాన్ని గురించి పట్టెత్తు మాట అనలేదు.

జనవరి 26 న మద్రాసు రాష్ట్రంలో డి.యం కె. పార్టీ, రిపబ్లిక్ దినోత్సవాన్ని సంతాపదినంగా పరిగణించటంతో, ఈ ఆందోళనకు అంకురార్పణ జరిగింది.

అంతక్రితంరోజు మద్రాసు విద్యార్థులు ముఖ్యమంత్రి వద్దకు తమ కోర్కెలను తెలియజేసేందుకు రాయబారంపెళ్ళ గాంభీర్యతత్వంలం వారిని తలుసుకునేందుకు నిరాకరించారు. అదేదో ప్రతిష్ఠా సమస్యగా ఆయన భావించారేగాని, విద్యార్థుల కోర్కెలను సానుభూతితో కనీసం వినివుంటే, డి యం. కె ప్రారంభించిన ఆందోళన కింతకు విస్తృతి ఏర్పడేదికాదు.

ఇప్పటికీ అనాలోచిత చర్యలద్వారా, విద్యార్థుల న్యాయమైన కోర్కెలు డి యం, కె ఆందోళన రెండూమిళితం కావడానికి ప్రభుత్వం తోడ్పడ్డది.

ఆ విమ్మట, మైసూరులో శ్రీ నిజలింగప్ప జన్మదినోత్సవానికి హాజరైన శ్రీ కామరాజ్, సంజీవరెడ్డి, అతుల్య ఘోష్ గారలూ, మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్ప అందరూకలిసి, హిందీని ప్రవేశపెట్టటంలో కేంద్రం తొందరపడరాదంటూ బహిరంగ ప్రసంగాలు చేశారు బాధ్యతగల కేంద్ర మంత్రి వర్గ సభ్యులు కాంగ్రెసు అధ్యక్షులు ఇట్టి ప్రసంగాలు చేయటం, అంతకు ముందు దక్షిణాది విద్యార్థులలోనూ, ప్రజలలోనూ ఉన్న అనుమానాలకు పోద్బలమిచ్చింది అంతే కాదు. హిందీని అధికారభాషగా ప్రకటిస్తూచేసిన నిర్ణయం, కేంద్ర మంత్రివర్గ సమష్టినిర్ణయమే కానట్టు కేవలం శ్రీ శాస్త్రి వందాగారలు స్వంత బాధ్యతపై తీసుకున్న నిర్ణయమైనట్లు కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు అక్కడక్కడ వ్యాఖ్యలుకూడా చేశారు.

కేంద్ర మంత్రివర్గంలో అనేక సమస్యలపై ఇదివరకటినుంచి విభేదాలున్న విషయం ముఠా తగాదాలేర్పడిన అంశం అందరికి తెలిసినదే అవినీతి నిర్మూలనకు హోంమంత్రి శ్రీ నందా తీసుకుంటున్న చర్యలను శ్రీ అతుల్యఘోష్, పాటిల్, సంజీవరెడ్డి గారలు బాహాటంగా వ్యతిరేకించటం, అప్పటినుండి శ్రీ నందాను, పీఠాధిపతి ప్రధాని శాస్త్రిని ఏదోవిధంగా అప్రతిష్ఠపాలు జేయాలని ఈ ముఠావారు లోలోపల యత్నిస్తూ ఉండటం కూడా ప్రజలకు తెలియనది కాదు

హిందీ సమస్యపై దక్షిణాది ప్రజలలో అనుమానాలు రేకెత్తిన సమయంలో సమిష్టిగా వాటిని తొలగించవలసిన బాధ్యత కేంద్ర మంత్రులందరిపైనా ఉండగా అలా చేయకపోవటమే కాకుండా ఆ నిర్ణయానికి బాధ్యులుకానట్టు శ్రీ సంజీవరెడ్డివంటి మంత్రులు కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ ప్రసంగాలు చేయటం కేవలం బాధ్యతారహితమైన చర్య,

మద్రాసులో పరిస్థితిని పరిశీలించటానికి రావటానికి శ్రీ నందా సిద్ధపడగా రావద్దుఅని కామరాజ్ తంతి ఇవ్వటం గాని హిందీలో నర్సుగ్రంథుల వస్తే వాటిని బుటదాఖలు చేయమని మద్రాసు ప్రభుత్వానికి తాను సలహా ఇచ్చినట్లు కేరళలో ఒక బహిరంగ సభలో కామరాజ్ ప్రసంగించడంగాని పూర్తిగా అభ్యంతరకరమైన విషయం

కాంగ్రెసు అధ్యక్షుని హోదాకు ఇవి ఏమాత్రం తగనిచర్యలు

ఇంతకాలంగా దక్షిణాదిన హిందీ వ్యతిరేకోద్యమం తగ్గకపోగా అతి బీభత్సమైన వికృతరూపం ధరించడానికి, ఇతర దక్షిణాది రాష్ట్రాలకు కూడా వ్యాప్తిచెందడానికి. దక్షిణాది కాంగ్రెసు నాయకులు, ఈ అపసవ్య వైఖరి ఒక ముఖ్యకారణం

అదేసమయంలో ప్రధాని శాస్త్రిగాని, తదితర కేంద్ర మంత్రులుగాని ఎంతసేపటికి ఇదివరకటి నిర్ణయాన్ని అమలుజరపటం మినహా తాము అదనంగా ఏమీచేయలేదంటూ చెప్పుకుంటున్నారే గాని భాషాసమస్యపై దక్షిణాది ప్రజల మనోభావాలను ఏమాత్రం గ్రహించలేకపోతున్నారు

ప్రాంతీయ భాషలను ఆయా రాష్ట్రాలఅధికారభాషలుగాచేయటానికి రాష్ట్రప్రభుత్వాలుగాని, కేంద్రంగాని ఇంతకాలమూ ఏ ఒక్క చర్యా తీసుకోకపోవడం ఆసలీనసమస్య ఇంతటి వికృతరూపం ధరించటానికి మూల కారణం

ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే తప్పతనదికాదని కేంద్రంతప్పుకుంటున్నది.

విశ్వ విద్యాలయాలలో సైతం మాతృభాషలో విద్యా బోధన ప్రారంభిస్తే ఇంగ్లీషు ప్రమాణం పడిపోయి, అఖిలభారత ఉద్యోగాలలో తమకు అన్యాయం జరుగుతుందనే భయం దక్షిణాది విద్యార్థులకున్నది అఖిలభారత పోటీ పరీక్షలను అన్ని ప్రాంతీయ భాషలలో జరపటానికి, పార్లమెంటులో అన్ని భాషలలో సభ్యులు మాట్లాడటానికి ఏర్పాట్లు చేయటం ఒక్కటే ఈవిష వలయాన్ని ఛేదించటానికిమార్గం

భారత రాజ్యాంగంలో పేర్కొనబడిన 14 భాషలకు పార్లమెంటు ప్రసంగాలలో అవకాశం కల్పించి వెంట వెంటనే తర్జుమాలకు ఏర్పాటు చేయటం, సాంకేతికంగా ఎంతో అభివృద్ధిమైన ఈ రోజులలో అసాధ్యమైన పనేమీ కాదు

ప్రాంతీయ భాషలను ఆయారాష్ట్రాభాషలుగా,బోధనా భాషలుగాఅభివృద్ధి చేసి, రాష్ట్ర స్థాయిలో ఇంగ్లీషు ప్రాధాన్యాన్ని క్రమంగా తగ్గిస్తే తప్ప, భాషా సమస్య పరిష్కారానికి మార్గం సుకరంకాదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పనిచేయనందున, ఈ సమస్య ఇంత జటిలంగాతయారైంది.

ఉత్తరాది ప్రజలు ఏదోఒక దక్షిణాది భాషను బచ్చికంగా నేర్చుకోవాలన్న త్రిభాషా సూత్రాన్ని వెంటనే అమలు జరపాలి

నెహ్రూ వాగ్దానాలకు చట్టబద్ధమైన హామీ కావాలనే కోర్కె దక్షిణాది రాష్ట్రాలలోనూ బెంగాల్ లోనూ సైతం వ్యక్తమౌతున్నది ఇలాంటి హామీ ఇవ్వనక్కరలేదని, నెహ్రూ ప్రసంగంలోనే ఈ హామీ ఉన్నదని ఈ కోర్కెను కేంద్రం అమోదిస్తే తాము పోటీ ఆందోళన ప్రారంభిస్తామని జనసంఘ్, హిందూమహాసభ ఆర్ ఎస్ ఎస్, వంటి సంస్థలు బెదరిస్తున్నాయి

దక్షిణాదిలో ప్రజల ఆందోళనకు జనసంఘంవంటి పార్టీల ధోరణిని పోటీపెట్టి ప్రస్తుతం చేసిన ప్రకటనల కంటె అదనంగా చేయవలసిందేమీ లేదనే వైఖరిని గనుక కేంద్రప్రభుత్వం తీసుకుంటే ఆ ధోరణి అత్యంత ప్రమాదకర పరిస్థితులకు తోవతీస్తుంది

భాషా సమస్య కేవలం కాంగ్రెసు పార్టీ సమస్య మాత్రమేకాదు అన్ని పార్టీలకు, ప్రజలకు సంబంధించిన సమస్య జాతీయ సమైక్యతను చేకూర్చటంలో ఎంతో కీలకపాత్రవహించే అంశం.

కనుక కేవలం ముఖ్య మంత్రుల సమావేశంతోనే ఈ సమస్యను ముగించక, అన్నిపార్టీలకు చెందిన, ఏ పార్టీకి చెందని ప్రముఖులతో ఒక జాతీయ సమైక్యతా సభను కేంద్రం జరపటంకూడా అత్యవసరం. లోగడ నెహ్రూ జీవించి ఉండగా ఇట్టి మహాసభ ఒకటి జరిగి, కొన్ని సత్ఫలితాలను సాధించిన విషయం మరచిపోరాదు

హిందీ వ్యతిరేకాందోళన, శాంతియుత పంథాను అధిగమించి, దౌర్జన్య స్వరూపం ధరించటం పూర్తిగా విచారకరం, అభ్యంతరకరం, ప్రమాదకరం, కనుక ఆ ధోరణులను విసర్జించాలని; హిందీ వ్యతిరేక ఆందోళన అనాచక చర్యలకు ఒక ముసుగుగా ఉపయోగపడుతున్నదనే విషయాన్ని గుర్తించాలని, ఈ ఆందోళనలో పాల్గొంటున్న విద్యార్థులకు, తదితరులకు విజ్ఞప్తి చేస్తున్నాము,

హిందీ వివాదంలో దౌర్జన్య చర్యలు కూడదని, ఇష్టంలేని ప్రజలపై హిందీనిగాని,ఇంగ్లీషునుగానిరుద్దరాదని ఈ మూడు అంశాలకు అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆమోదించాలని శ్రీ వినోబాజీకోరుతూ, అందుకుగానునిరశన దీక్షను సాగిస్తున్నారు పైమూడు సూత్రాలు సాధారణ రూపంలో సర్వాంగీకృతాలు కాగాఇరికి పోటీగా మరొకరు నిరాహార దీక్షలు పూగించటం భాషా వివాదాన్ని పరిష్కరించేందుకు అనువైన శాంతియుత వాతావరణాన్ని కలిగించటానికి మాత్రం తోడ్పడదు కనుక నిరశన దీక్షను వినోబాజీవిరమించడం ఉచితం

భాషాసమస్య తీవ్రతను కేంద్రం ఏమాత్రం గుర్తించనందున, గోటితో పోవలసిన అంశానికి గొడ్డలిని ప్రయోగించాలనే ధోరణులు దేశంలో తలయెత్తుతున్నాయి డి. యం. కె. లాంటి పార్టీలు. రాజాజీ లాంటి నాయకులు ఈ అసంతృప్తికి ఆజ్యంపోశారు. కాంగ్రెసునాయకులు తమ ముఠా తగాదాలకు పాటికగా ఈ అంశాన్ని వినియోగించుకొని దక్షిణాది ప్రజల అనుమానాలు పెంచటానికి తోడ్పడ్డారు.

ఇప్పటికైనా కేంద్రం పరిస్థితి తీవ్రతను గుర్తించి నెహ్రూ వాగ్దానాలకు చట్టబద్ధ హామీ కల్పించాలని కోరుతున్నాము.

ఆంధ్రలో సైతం ఈ ఆందోళన వికృతరూపం ధరిస్తున్నందున అఖిలపక్ష సమావేశానికాదానికి ఆంధ్ర ముఖ్యమంత్రి ఏర్పాటుచేయాలని కూడా కోరుతున్నాము

## ఒకేసారిఅయిదేళ్లకు రేడియో లైసెన్సు

### సౌకర్యం కలిగిస్తూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఒకేసారి అయిదేళ్లకు రేడియో లైసెన్సు కట్టేందుకు సౌకర్యం కలిగిస్తూ తంతి తపాలాశాఖవారు ప్రకటన చేశారు. మూడేళ్ళకూ అంతకుపైబడి ఒకేసారి రేడియో లైసెన్సు కట్టేవారికి కన్సెషన్ రేటు కూడా ఏర్పాటు చేశారు ఇప్పుడున్న లైసెన్సు ఫారాన్ని రద్దు చేసి, చిన్న నోటీసుపుస్తకం రూపంలో లైసెన్సు ఇస్తారు.

# రాష్ట్రవ్యవహారాల్లో ఇంగ్లీషుకుబదులు ప్రాంతీయ భాషలకుస్థానం

## వెంటనే కల్పించాలనీ, నెహ్రూ హామీలను చట్టబద్ధం చేయాలనీ, అఖిల భారత స్థాయిలో జాతీయ సమైక్యతా మహాసభ జరపాలని కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

ఫిబ్రవరి 9 న ఢిల్లీలో లాల్‌బహదూర్ శాస్త్రికి భారతకమ్యూనిస్టు పార్టీ అందచేసిన మెమొరాండంలో అన్ని రాష్ట్రాలలోనూ ప్రాంతీయ భాషలను ప్రభుత్వ వ్యవస్థలలో తక్షణం వుపయోగానికితీసుకురావాలని డిమాండుచేశారు.

ప్రధాని నెహ్రూ జాతీయ సమైక్యతకై ప్రథమ చర్యలు సుకున్నారనీ అదేమాదిరి సమాలోచన సమావేశాన్ని విస్తృతప్రాతిపదికపై జరిపే అవకాశాలను ఆలోచించవలసిందనీ దానిలో కోరారు

భాషాసమస్యలో ప్రభుత్వంసరిగ్గా వ్యవహరిస్తే ఏవో వ్యవహారం జరుగుతున్నదన్న రీతిలోనే చెప్తూమెమొరాండంలో ఈవిధంగా వివరించారు

(నివేదిక తొలి భాగాన్ని ఇచ్చాము - సం)

"రాబోయే వారిని తెలివిగా పూహించడమూ సానుభూతితో వ్యవహరించడమూ లేదు .భారత యూనియన్‌లో హిందీని అధికారభాషచేస్తూ జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం నాడు చేసిన ప్రకటనే దీనికి తార్కాణం.'

రాజ్యాంగ చట్టంలోనూ, అధికారభాషా చట్టంలోనూ ఆ అంశం సూత్రప్రాయంగా వుంది దానిమీద ఏళ్ళతరబడి చర్చలూ జరిగాయి. కాని, అమలుజరిపిన పద్ధతి మాత్రం అంగీకరించిన సూత్రాలలోని భావార్థానికిగాని, పండిట్ నెహ్రూ ఇచ్చిన హామీలకుగాని అనుగుణంగాలేదు

### ద్రవిడ మున్నేత్రకజగం నాటకం

తన అభివృద్ధినిరోధక గమ్యాల సాధనకై ద్రవిడమున్నేత్రకజగం దీనిని బాగా వుపయోగించుకొంది

తమ మాతృ భాషయైన తమిళాన్ని హిందీ నాశంచేస్తున్నదనే దురభిప్రాయంతో ఇద్దరు యువకులు బహిరంగంగా ఆత్మహననం చేసుకోవడంలో తప్పుపట్టక అయినా దిగ్భ్రమ కొలిపేటట్లు చూపిన సాహసమూ, ప్రగాఢమయిన మనస్తాపమూ చూశాక అందరికీ సూత్రప్రాయంగా సరిగానేవున్నా తప్పుడు భావమన్నింటికీ అనువాదం ఏర్పాట్లు ఎందుకు చేయలేదు? ఇంగ్లీషు, హిందీభాషలకు చెందని సత్యుడు తాను చెప్పదలచినదానికి ఇంగ్లీషు అనువాదాన్నో హిందీ అనువాదాన్నో ముందుగానే అందచెయ్యాలనే నిర్బంధం ఎందుకొచ్చింది. ఆ సత్యుని మాతృ భాషకన అవమానంకాదా?

అటు తర్యాత-రిపబ్లిక్ దినోత్సవంనాడు హిందీ వ్యవహారభాషగా మారడాన్ని గురించిన ప్రకటనను అవసరమయిన వివరణలతో ప్రజలకు ఉద్బోధించవలసి

భారతదేశంవిశాలంగా ఫెడరల్ రాజ్యాంగంగా కొనసాగాలంటే, దేశంలో 16 కోట్లమంది మాట్లాడేభాషకుబదులు విదేశీభాష అయిన ఏ ఇంగ్లీషుభాషకో శాశ్వతంగా ముడిపడకుండా వుండాలంటే ప్రజలకూ విదేశరాష్ట్రాలకూ కేంద్రానికి మధ్యనూ దేశమంతటిలో వ్యవహారభాష ఒకటికావాలని మనమంతా అంగీకరిస్తాము.

ఆ విధంగా హిందీదాగా వుపయోగపడుతుందని మనం ఒప్పుకొంటాము

రెండోవేళన వివిధరాష్ట్రాలలో ఇంగ్లీషు స్థానే ఆయా రాష్ట్రాలలోని మాతృభాషలు సరాసరి వెంటనే ఉపయోగింపబడాలి. హిందీ చాలాకాలం వరకూ అన్ని చోటా మాతృభాషల స్థానాన్ని తీసుకోలేదు. భారతదేశంలోని ప్రతి పౌరుడి భాషగానూ కాలేదు.

అన్ని రంగాలలో అఖిలభారత వ్యవహారభాషగా కావాలంటే నేటి హిందీ అన్నిరంగాలనుంచీ దేశ విదేశభాషల స్థానాన్ని సంపదను తీర్చం చేసుకొని అభివృద్ధి పొందాలి. సంపన్నం కావాలి.

### పట్టి మాటలు

దీనికి అందరూ అంగీకరించారు. అయితే అది మాటల్లో మాత్రమే జరిగింది కాకపోతే కనీసం పార్లమెంటులోనైనా అక్కడ మాట్లాడే భాషలన్నింటికీ అనువాదం ఏర్పాట్లు ఎందుకు చేయలేదు? ఇంగ్లీషు, హిందీభాషలకు చెందని సత్యుడు తాను చెప్పదలచినదానికి ఇంగ్లీషు అనువాదాన్నో హిందీ అనువాదాన్నో ముందుగానే అందచెయ్యాలనే నిర్బంధం ఎందుకొచ్చింది. ఆ సత్యుని మాతృ భాషకన అవమానంకాదా?

అటు తర్యాత-రిపబ్లిక్ దినోత్సవంనాడు హిందీ వ్యవహారభాషగా మారడాన్ని గురించిన ప్రకటనను అవసరమయిన వివరణలతో ప్రజలకు ఉద్బోధించలేదు

అందుచేత పండిట్ నెహ్రూ ఇచ్చిన హామీలకూ, హామీలకూ చట్ట రీత్యా గట్టి పునాదిలేకుండా పోతున్నాయి వ్యవహారంలోకూడా వానినే అనుసరించాలి నెమ్మదిగా, క్రమంగా అఖిలభారత వ్యవహారభాషగా హిందీని ప్రతిరాష్ట్రంలోనూ విద్యావిధానాలు రంగాలలో అన్ని స్థాయిలలోనూ, అన్ని పనులకూ ఇంగ్లీషు స్థానే ప్రాంతీయ భాషలూ నెలకొల్పేటందుకైతే ఇదివరకే ఆమోదించిన సూత్రాలకు కట్టుబడి వుండాలి

### ఉద్యోగాల సమస్య

అఖిల భారత ఉద్యోగాలలో వెనుకబడిపోతామనే భయం హిందీరాష్ట్రేతర మేధావులలో వుంది. దానిని తొలగించేటందుకు అన్ని ప్రాంతీయ భాషలలోనూ పరిపాలన నిర్వాటుచేయాలి పరిపాలన దళలో హిందీ ఇంగ్లీషు భాషల పరిజ్ఞానంకావాలి

అరిస్టుచేసిన విద్యార్థుల్ని, తదితరుల్ని విడుదల చేయాలనీ, నిర్బంధాలకు గురిఅయిన విద్యార్థులకూ కార్మికులకూ పునరావాసం కలిగించాలనీ కోరుతున్నాము

ఈ సమస్యపై మా పార్టీ కార్యక్రమంలో మా స్థితిని వివరించాము దానిని మీ దృష్టికి తెస్తున్నాము జాతీయ సమైక్యతా సమస్యపై నెహ్రూ కొన్ని ప్రాథమిక చర్యలు తీసుకొన్నారు దానిపై విస్తృత ప్రాతిపదికపై సమాలోచనలకు సమావేశాన్ని ఏర్పరిచే అవకాశం వున్నదేమో పరిశీలించకోరుతున్నాము

### విదేశాంగ విధానం

ప్రధానమైన ప్రభుత్వ విదేశాంగ విధానం గురించి కూడా యీ సందర్భంలో కొంత చెప్పాల్సి వుంది. అనేక సమస్యలపై మీరు చేసిన ప్రకటనలు అలీనత, శాంతి, దేశస్వాతంత్ర్య రక్షణ అనే విధానాలకు అనుగుణంగానే వున్నవి.

విదేశాంగ విధానంలో మీ ప్రభుత్వం సాధారణంగా సరైన రీతిలోనే వ్యవహరిస్తున్నదని అభిప్రాయ పడుతున్నాం. అయితే యుద్ధ కవ్వింపులవల్ల వలన, సయోధ్యవాదాలవల్ల సంక్షోభం చొచ్చుకు తీసుకోవడంలో వ్యక్తమౌతున్న ఏపలతమాత్రం శోచనీయంగా వుంటున్నది.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమానాలు జరిపిన దుర్మార్గమైన దాడి విషయాన్నే ఉదాహరణగా తీసుకుందాం. అమెరికా, రష్యా రాజ్యాధినేతలు సమావేశం కావాలని మీరు సలహాఇచ్చారు ఇది కోరదగిన సమస్యపై జెనీవా సభలో పాల్గొన్న దేశాల సభ జరగాలని మీరు ప్రకటించారు. ఆ రెండూ హర్షించదగిన సూచనలే

అయితే అసలు కీలక సమస్య మేమంటే దక్షిణ వియత్నాం నుండి అమెరికా సైనికులను ఉపసంహరించుకోవడే తప్ప యీ సంక్షోభ పరిష్కారం కాదు శాంతికి యేర్పడిన ప్రమాదం నివారణ కావాలంటే మీరు సమస్యను ఒక పరికల్పనాపరంగా చూడకూడదు కనీసం

# మద్రాసు కాల్పుల్లో మొత్తం60మందిమృతి

## పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ ప్రకటన; 2 వందల మంది పోలీసులు గాయపడినట్లు వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 15

మద్రాసు రాష్ట్రంలో గతవారం హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంలో జరిగిన పోలీసు కాల్పుల్లో రాష్ట్రం మొత్తంలో 60 మంది మరణించారని పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

ఈ ఆందోళన సందర్భంలోనే ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు ఇద్దరు పోలీసు జవానులు మరణించారని, 2వందలమంది పోలీసులు గాయపడ్డారని, ఆయన తెలిపారు.

నిన్న, నేడు రాష్ట్రంలో ఎట్టిసంఘటన జరగలేదని చెప్పారు.

### న్యాయశాస్త్రవేత్తలతో భక్తవత్సలం చర్చలు

ఇంగ్లీషును అధికార భాషగా కొనసాగించే విషయాలను, చట్టబద్ధమైన రక్షణ సమస్యలను గురించి మద్రాసు ముఖ్యమంత్రి నేడిక్కడ ప్రముఖ న్యాయశాస్త్రవేత్తలతో చర్చలు జరిపారు.

ఈ చర్చలలో పాల్గొన్న వారిలో డాక్టరు సీఎస్. రామస్వామి అయ్యర్, మద్రాసు మాజీ చీఫ్ జస్టిస్ శ్రీ ఎ. వి. రామన్నాడు, మాజీ అడ్వకేట్ జనరల్ కె రాజయ్యర్ అడ్వొకేట్ జనరల్ కృష్ణస్వామిరెడ్డియార్ మున్నగువారు ఉన్నారు.

మద్రాసు రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంలో జరిగిన సంఘటనలపై పూర్తి వివేచన తయారుచేయవలసినదిగా తాను కోరినవి శ్రీ భక్తవత్సలం పాత్రికేయులతో చెప్పారు. ఈ నివేదిక రూపొందించడానికి అవసరమైన సమాచారాన్నంతా ప్రభుత్వం సేకరిస్తున్నదని ఆయన అన్నారు.

### కామరాజ్ ప్రభృతులు ఢిల్లీ ప్రయాణం

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్, రాజీనామా యిచ్చిన కేంద్రమంత్రులు శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, అలగేశన్ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య నేటి సాయంత్రం మద్రాసునుండి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

### ఉపసేనాని మద్రాసు రాక

ఉప సర్వసేనాధిపతి, మేజర్ జనరల్ ఎంమార మంగళం నేడిక్కడికి చేరారు. ఆయన నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకొని సంభాషించారు.

### ~~విద్యార్థుల విడుదల~~

ఆందోళన సందర్భంలో అరెస్టుచేసిన వారిలో ఇంతవరకూ వదలని విద్యార్థులను వదలివేసినట్లు మద్రాసు పట్టణ పోలీసు కమిషనర్ నేడిక్కడ చెప్పారు

ఇంకా 319 మంది విద్యార్థులపైనా మరో 2500 మంది ఇతరులపైన ఉన్న కేసులను పరిశీలించవలసివుందని, వీరు ఇప్పటికి నిర్బంధంలోనే వున్నారని ఆయన తెలిపారు నిర్దిష్టమైన నేరాలభేదంలేని వారినిక్రమంగా విడిచిపెడతారని అన్నారు.

మద్రాసు కల్లోలాలను సమీక్షించడానికి తమిళనాడ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈ వారాంతంలో సమావేశమౌతుంది.

# కల్లోలాల్లో నష్టపడిన ఉద్యోగులకు నష్టపరిహారం

## శ్రీ భక్తవత్సలం ప్రకటన

మద్రాసు ఫిబ్రవరి 16

మద్రాసు రాష్ట్రంలో జరిగిన హిందీ వ్యతిరేక కల్లోలాల్లో నష్టపోయిన ప్రభుత్వోద్యోగులకు నష్టపరిహారం చెల్లించబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడిక్కడ పాత్రికేయులతో చెప్పారు.

కోయంబత్తూరు జిల్లా తిరుప్పూరులో ప్రదర్శకులు పోలీసులపై దాడిచేసిన సబ్ ఇన్‌స్పెక్టర్ కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు ఇవ్వబడుతుందని అన్నారు (మొదట అనుకున్నది చెరొక పదివేలు.)

మదురై జిల్లా గూడలూరులో దంపబడిన ఇద్దరు పోలీసు జవాన్లకిచ్చిన నష్టపరిహారాన్ని రు. 5 వేల నుండి పదివేలకు పెంచినట్లు అయన చెప్పారు

తమ విధ్యుక్త ధర్మ నిర్వహణలో మరణించిన ప్రభుత్వోద్యోగులకు నష్టపరిహారంతో పాటు, ప్రభుత్వం పెన్షన్ పెన్షన్‌ను కూడా మంజూరు చేస్తుందని అయన అన్నారు.

### రైల్వే పోలీసులకు సన్మానం

మద్రాసు శివార్లలోని రైల్వే పోలీసు స్టేషన్లు ఆందోళనకారులనుండి రక్షించడానికి ధైర్య సాహసాలతో నిలబడిన ఇద్దరు రైల్వే పోలీసు జవాన్లను పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ నేడిక్కడ సన్మానించారు.

ఇందులో ఒకరు 23 సంవత్సరాల ప్రాయంలో ఉన్న ఉత్తర ఆర్కాట్ జిల్లాకు చెందిన మదన్ మోహన్ అనే రైల్వే కానిస్టేబిల్ రైల్వేస్టేషన్‌పై దాడిచేసి, తగులబెట్టిన ప్రదర్శకులను ఎదిరించి నిలిచాడు. ప్రదర్శకులు ఇతనిపై రాళ్ళువిస్సున్నప్రహరీపై వరకూ కొట్టారు. దీని ఫలితంగా ఇతనిముందు పండ్లు విరిగిపోయాయి.

ఇతనికి రెండువేల రూపాయలు నగదును బహుమతిగా, ఉన్నత అవార్డు ఇవ్వడానికి ఇతనిపేరు ప్రభుత్వానికి సిఫారసు చేయబడుతుందని ఇన్‌స్పెక్టరు జనరల్ చెప్పారు.

# నెహ్రూ హామీలను చట్టబద్ధం చేయాలి

## ఉన్నత స్థాయీ చర్చలలో అత్యధికుల అభిప్రాయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15

అధికార భాషా సమస్యపైన నెహ్రూ ఇచ్చిన హామీలను ఏదో ఒక రూపంలో చట్టబద్ధంచేయాలనే అభిప్రాయం ఉన్నతవర్గాలలో బలంగా వ్యక్తమౌతున్నట్లు తెలుస్తున్నది.

ఏరూపంలో హామీలను చట్టబద్ధంచేయాలి అనే విషయంపై ఇంకా తర్జనభర్జనలు సాగుతూనే వున్నాయి ఈ సందర్భంలో వచ్చిన పెక్కు సూచనలను సలహాలను అధిష్ఠాన వర్గం పరిశీలిస్తున్నది. దీనిలో అధికారభాషా చట్టాన్ని తగిన విధంగా సవరించాలని, నెహ్రూ హామీలను పొందుపరచి అధికార భాషా ఎధానంపై పార్లమెంటులో ఒక తీర్మానం చేయాలనే సూచనలు ఎక్కువగా వినబడుతున్నాయి

హిందీయేతర రాష్ట్రాల ప్రజలు కోరినంతకాలం ఇంగ్లీషునుకూడా అధికారభాషగా కొనసాగించాలని అడుక్కమగుణంగా రాజ్యాంగాన్ని సవరించాలనే సూచన ఒకటి కొంతమంది ఈ ప్రతిపాదనను అవసరమైనదిగా భావిస్తున్నట్లు తెలుస్తున్నది

భాషాసమస్యను, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో చెలరేగిన అసంతృప్తిని దృష్టిలో పెట్టుకొని నేడుకూడా ఉన్నతస్థాయి లో చర్చలు కొనసాగాయి.

ప్రధానిశాస్త్రి సీనియర్ మంత్రులతోనూ, ఉప మంత్రులతోనూ నేడు సమావేశమై జరిపి ఈ సమస్యపై చర్చలు సాగించారు

కేంద్రమంత్రివర్గ సమావేశం నేడు కూడా జరిగింది గత నాలుగోజుల్లో కూడా మంత్రివర్గ సభ్యులు సమావేశమై భాషా సమస్యపై చర్చలు సాగిస్తూనే వున్నారు. నేటి సమావేశంలో 1 గంట 20 నిముషాలపేపు దక్షిణాది రాష్ట్రాలలోని తాజా పరిస్థితిని గురించి మంత్రులు చర్చలు జరిపారు

దక్షిణాది రాష్ట్రాల్లో ప్రశాంత పరిస్థితి నెలకొల్పేందుకు పౌనార్ గ్రామంలో నిరాహార వ్రతం ప్రారంభించిన వినోబాభావేతో తాను జరిపిన చర్చల వివరాలను నేడు కేంద్ర హోం మంత్రి శ్రీ జి. యల్. నందా లోటి మంత్రులకు వివరించారు. ఆచార్య వినోబాభావే భాషాసమస్యపై ప్రతిపాదించిన త్రిసూత్రకార్యక్రమాన్ని అమలుజరుపుతామని ప్రభుత్వం తరపున కేంద్ర హోం మంత్రి వినోబా భావేకు హామీ ఇచ్చారు.

ప్రధాని శాస్త్రి మంత్రులతో జరిపిన 1 గంట 20 నిముషాల సమావేశంలో భాషాసమస్యపై తన అభిప్రాయాలను మొహమాటం లేకుండా, నిర్దిష్టంగా వెల్లడించినట్లు తెలుస్తూంది.

నెహ్రూవంటి గొప్పవ్యక్తి ఇచ్చినహామీలను గ్యారంటీగా పరిగణించవచ్చునని, వాటిని రాజ్యాంగ సవరణద్వారాగాని, అధికార భాషా చట్టాన్ని సవరించటంద్వారాగాని చట్టబద్ధంచేయవలసిన అవసరం లేదని శ్రీ శాస్త్రి చెప్పినట్లు తెలుస్తున్నది,

శాస్త్రి అభిప్రాయానికి వ్యతిరేకంగా పలువురు మంత్రులు నెహ్రూ హామీలను ఏదో ఏరూపంలోనైనా చట్టబద్ధంచేయాలనివాదించారు అధికార భాషాచట్టాన్ని సవరించే దానికన్నా రాజ్యాంగ సవరణే శాశ్వత విధానం కలిగి వుంటుందిగనుక రాజ్యాంగాన్ని తగునిధంగా సవరించాలని కొందరు అభిప్రాయం వెలిబుచ్చారట. అధికార భాషాచట్టాన్ని సవరించినప్పటికీ పార్లమెంటులో ఒక్క ఓటు సెంటిమెంటితో మరల అవసరమనుమార్చే అవకాశం కలదు కనుక రాజ్యాంగ సవరణే అవసరమని వారు వాదించినట్లు తెలుస్తున్నది,

ముఖ్యమంత్రుల సమావేశానంతరం హిందీయేతర రాష్ట్ర ప్రజలకు ఇచ్చే హామీలను గురించి తుది నిర్ణయం గైకొనబడుతుందని ప్రధాని శాస్త్రి సమావేశంలో తెల్పారు

# మాస్కో ఒప్పందంపై సంతకాలకు విజ్ఞప్తి

## రాధాకృష్ణ కెక్కోనెన్‌ల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ప్రపంచ సంతకా అణ్వస్త్ర పాటవ పరీక్షలను పూర్తిగా నిషేధించడానికి దారితీయగల మాస్కో అణ్వస్త్రపరీక్ష పాక్షిక నిషేధ ఒప్పందంపై సంతకం చేయటానికి అన్ని దేశాలు తక్షణ దర్యలు తీసుకోగలవనే ఆశాభావాన్ని వ్యక్త చేస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణ ఫిన్లండ్ అధ్యక్షుడు కెక్కోనెన్ నేడు సంయుక్త ప్రకటన చేశారు.

ఉభయులూ సంతకం చేసిన సంయుక్త ప్రకటనలో ఇంకా ఇలావుంది:

"యావత్ ప్రమాదాన్నితగ్గించడంకోసంఅణ్వాయుధాలను సంపూర్ణమైన ఆయుధాలనూ నిషేధించడం అవసరం. అణ్వాయుధాలవల్ల మానవాళి మనుగడకే ప్రమాదం ఏర్పడినందువల్ల అణ్వస్త్రాల విసర్జన అత్యవసరమని మేము అభిప్రాయపడుతున్నాము ఫిన్లండ్ అధ్యక్షుడు, ఆయన విదేశాంగమంత్రి కలిసి రాష్ట్రపతి, భారతప్రధాని, విదేశాంగమంత్రితో జరిపిన సంభాషణలు అత్యంత స్నేహపూర్వక వాతావరణంలోను, పరస్పర విశ్వాసంతోను సాగాయి

ఉభయ దేశాలమధ్య గల ఆర్థిక వాణిజ్య సంబంధాలను వీరు సమీక్షించారు. వీటిని మరింత పెంపొందించేందుకై తక్షణ దర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు.

సాంకేతిక, పారిశ్రామిక, సాంస్కృతిక రంగంలో ఉభయ దేశాలు మరింత సన్నిహితంగా సహకరించుకోవాలని ఉభయ దేశాల ప్రతినిధులూ అంగీకరించారు"

ఇటీవల జరిగిన ఎన్నో కష్టాలకూ, పరామర్శలకూ గురి అయిన అంతర్జాతీయ శాంతి భద్రతలకు కాపాడడంలోనూ అంతర్జాతీయసహకారాన్ని పెంపొందించడంలోనూ జరానయోగ్యపాత్రమ అధ్యక్షులిరువురూ తమ ప్రకటనలో నొక్కివెప్పారు. జరానమా దానిఅమలుజరపడంపై లక్ష్యంపెట్టడంలో రెండు దేశాలూ సహకరించుకొనాలనే దృఢ నిశ్చయాన్ని వారు వ్యక్తపరిచారు.

శాంతి స్థాపనకూ, అంతర్జాతీయ సహకారానికి జరానలోపలా వెదువలా జరిపే ప్రయత్నాలలో తటస్థదేశాలు ఎంతో ప్రధానమైన పాత్రను నిర్వహిస్తాయని శ్రీ రాధాకృష్ణ కెక్కోనెన్‌లు అభిప్రాయం తెలిపారు గత అక్టోబరులో కైరోలో జరిగిన తటస్థ రాజ్యాల సభ దర్పం గూర్చి ఫిన్లండు అధ్యక్షులు చూసిన వృత్తాంతాన్ని భారత రాష్ట్రపతి అభినందించారు

సంయుక్త ప్రకటనలో ఇంకా ఇలావుంది.

"ఫిన్లండు అధ్యక్షులకి భారత రాష్ట్రపతి స్వాగతమిస్తూ ఫిన్లండ్ అధ్యక్షులు భారత దేశానికేకాదు ఆసియాలో ఏప్రాంతానికి కూడ అధికార హోదాలో రావడం ఇదే ప్రథమమని గుర్తుచేశారు. ఆసియాకియు-రంగాలలోసంబంధాలు అంతకంతకు రెండు దేశాల మధ్యాన్నత్రించి, సన్నిహితం అవుతుండడానికి, శాంతి, అంతర్జాతీయ సహకారాలకు సంబంధించిన మూల సమస్యల యెడ సమాన దృక్పథం రెండు దేశాలకూ వుండడానికి అధ్యక్షులిరువురూ సంతృప్తి కనబరిచారు.

"అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గుటా దేశాల మధ్య సంబంధాలు దక్కబడుటా యొక్క అవసరాన్ని అధ్యక్షులిరువురూనొక్కి చెప్పారు. పెద్ద రాజ్యాలమధ్య అనుమానాలు తొలగాలని అభిప్రాయపడుతున్నారు

"దేశాల మధ్యగల తగాయిదాలన్నీ, శాంతియుతమైన పద్ధతులలో పరిష్కారంకావాలని సరస్పర విశ్వాసం ఏర్పడాలంటే వివిధ సామాజిక - రాజకీయ వ్యవస్థలుగల దేశాలమధ్య శాంతియుత సహజీవనమూ సహకారమూ అవసరమనీ అధ్యక్షులు ఉభయులూ ఉద్ఘాటించారు ప్రపంచంలో శాంతి, భద్రత, అభివృద్ధి పురోగమించే లాటువంటి విశ్వాసం వుండాలి తమ సమస్యలను శాంతియుత పద్ధతులతో దర్పలద్వారా పరిష్కరించుకోవాలనే విధానాన్ని భారతదేశం దృఢంగా గట్టిగా అనుసరిస్తున్నందుకు ఫిన్లండు అధ్యక్షులు తమ అభినందనలను పునరుద్ఘాటించారు"

### కెక్కోనెన్-రాధాకృష్ణల అభిభాషణ

రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు ఫిన్లండ్ అధ్యక్షులు కెక్కోనెన్ విందుచేశారు. ఈ సందర్భంలో కెక్కోనెన్ మాట్లాడుతూ తటస్థ దేశాలు, అలీన రాజ్యాలు ప్రపంచశాంతి సంరక్షణలో ఎంతో ప్రముఖపాత్ర వహించుతున్నాయని అన్నారు. శాంతస్థాపనలో ప్రపంచ రాజకీయాలనుండి విరమించడం గాదన్నారు ఐదు స్కాండినేవియా దేశాలమధ్య చాలా సన్నిహితసంబంధా ఉన్నాయని అన్నారు.

డాక్టర్ కెక్కోనెన్ మాట్లాడుతూ, ఫిన్లండ్ ఏ రాజ్యకూటమికోసం చేరకుండా అనుసరించిన తన తటస్థ ఎధాన్ని నిలుపుకుంటూ అగ్ర రాజ్యాలన్నింటితోను స్నేహసంబంధాలను నెలకొల్పుకోగల్గింది అన్నారు

డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ, ఏ సైనిక కూటమిలోను పాల్గొనకుండా వున్నదైన ప్రభుత్వంకోసం కృషిచేయడమే అలీనవిధానమని అన్నారు

"ప్రపంచ శాంతిగురించి మాట్లాడుతున్న వారికి నిజంగా వారి మనస్సులలో అట్టి కాంక్ష ఉన్నట్లు కనబడటంలేదు" అని అయన అన్నారు.

# నెల్లూరు ఘటనలు

(1వ పేజీ తరువాయి)

పూర్తిగా హరాళ్ జరిగింది ప్రభుత్వ ప్రభుత్వ నింగ్ కళాశాల, శ్రీం కళాశాల, వి ఆర్ కళాశాలతోసహా పట్టణంలోని విద్యాసంస్థలన్నీ మూసివేయబడ్డాయి.

ప్రముఖరోడ్డు స్టోన్‌హౌస్ పేట, పెద్దబజారు చిన్నబజారు - ప్రతి సందుగొందుల్లోనూహూడా దుకాణాలన్నింటినీ మూసివేశారు ఎక్కడా కనీసం బీడీలుకూడా తెరవలేదు, పట్టణంలో ఉన్న వెయ్యి రిక్షాల్లో కనీసం ఒక్కరిక్షాకూడా బయటకు రాలేదు

బస్సులు-లారీలు తదితర రవాణా వర్పసుతా పూర్తిగా బంద్ అయింది. విద్యార్థులు, యువకులు తదితర ప్రజాసీకం బజార్లలోకి వచ్చి పరిస్థితిని గమనిస్తూ వున్నారు. స్టోన్ హౌస్ పేట-నెల్లూరుమధ్య ప్రధాన వీధిలో బ్రిడ్జి సమీపంలో కొంతమంది ఒక పెద్దఇనుప దూలాన్ని అడ్డంగా వేసిన పరిణంగా ఈ దారి మెటారుబోకలన్నీ పూర్తిగానిలిచిపోయాయి

పూర్తి బందోబస్తుతో పోలీసు వ్యాన్లు నగరంలో గస్తీ తిరుగుతూ పరిస్థితిని గమనిస్తూ వున్నాయి.

### కాబ్బులు

నెల్లూరు ఉత్తర రైల్వే స్టేషన్‌పై ప్రదర్శకులు దాడిచేసిన సందర్భంగా పోలీసు లాఠీ కాల్పులు జరిపారు ఈ కాల్పుల్లో ఒకరు మరణించారు, మరో ముగ్గురు గాయపడ్డారు. గాయపడ్డవారిలో ఒకరు తరువాతమరణించాడు అనంతరం జనసమూహం దక్షిణ రైల్వే స్టేషన్‌ను తగులబెట్టారు.

### పోస్టాఫీసుపై దాడి

హెడ్ పోస్టాఫీసుపై దాడిజరిపి రాళ్లు విసిరారు. పెట్రోలుపోసి తగులబెట్టడానికి ప్రయత్నించారు.

మంటల వార్తలానికి వచ్చిన ఫైర్ ఇంజన్‌పైకూడా రాళ్ళవర్షం కురిపించారు దీని ఫలితంగా ఒక అగ్నిమాపక దళం ఉద్యోగి గాయపడ్డాడు

### సాయంత్రం కూడా స్టేషన్‌పై దాడి

నెల్లూరులో హిందీ వ్యతిరేక ప్రదర్శకులు నేటి సాయంత్రంకూడా నెల్లూరు దక్షిణ స్టేషన్‌పై దాడిజరిపి, స్టేషన్‌ను కొనసాగిస్తున్న పోలీసులను ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు తరిగి కాల్పులు సాగించిన ఫలితంగా మరొక్క వ్యక్తి గాయపడ్డాడు.

### కర్నూల్లో ప్రధాని దిష్టిబొమ్మ దహనం

కర్నూల్ స్థానిక కళాశాల విద్యార్థులు నేడు హిందీ వ్యతిరేక ప్రదర్శనలు జరిపిన అనంతరం ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి దిష్టిబొమ్మను దహనం చేశారు తరువాత బహిరంగసభ జరిపారు.

### నిరాహార దీక్ష

ఈనెల 12, 13 తేదీలలో కర్నూలు విద్యార్థులు రెండు జట్లుగా 24 గంటలపాటు నిరాహారదీక్ష జరిపారు, 13 మంది విద్యార్థినులు కూడా ఒకరోజుపాటు నిరాహారదీక్ష జరిపారు.

కర్నూలు మహిళా కళాశాల హాస్టల్‌ను అధికారులు నిరవధికంగా మూసివేశారు

### కాకినాడలో పాఠశాలల బహిష్కరణ

కాకినాడలో హిందీని బహిష్కరించడానికంటూ విద్యార్థులు కళాశాలలను, పాఠశాలలను నేడు బహిష్కరించారు. వీరు హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఊరేగింపులు జరిపారు.

నేడు కాకినాడలో దుకాణాలు, సినిమా హాళ్ళు అన్ని మూసివేయబడ్డాయి.

### గూడూరులో హర్తాళ్

నెల్లూరుజిల్లా గూడూరులో నేడు పూర్తిగా హర్తాళ్ జరిగింది. నగరంలోని హోటళ్ళు, దుకాణాలన్నింటినీ పూర్తిగా మూసివేశారు బస్సులు తదితరరవాణా సాధనాలన్నీపూర్తిగా నిలిచిపోయాయి.

### అనంతపురంలో అరెస్టులు బాష్పవాయు ప్రయోగం

హైదరాబాద్, ఫిబ్రవరి 15

అనంతపురంలో హిందీ వ్యతిరేక ఆందోళనకారులు నేడు రాష్ట్రవ్యాప్త వీధి దీపాలను బద్దలుగొట్టారు, ఒక ప్రభుత్వోద్యోగి కారుపై దాడిచేసి నష్టం కల్పించారు.

ఈ సందర్భంగా వీరిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారు విద్యార్థులతో సహా 22 మంది ప్రదర్శకులను పోలీసులు అరెస్టు చేశారు.

ఆంధ్రలో అనేక పట్టణాల్లో హర్తాళ్ళు జరిగినట్లు వార్తలు అందాయి దూరప్రాంతాలకు వెళ్ళే బస్ సర్వీసులను రద్దు చేశారు.

### చిత్తూరులో హర్తాళ్

చిత్తూరులో హర్తాళ్ జరుగుతున్నందువల్ల వెల్లూరు చిత్తూరుమధ్య నడవవలసిన బస్సులు నిలిచిపోయాయి తిరువన్నామలై ముంచి తిరుపతికి వెళ్ళవలసిన బస్సులుకూడా ఆగిపోయాయి.

# శ్రీ భావే దీక్ష

(1వ పేజీ తరువాయి)

కొనసాగుతూనే వున్నాయని రేడియో వార్తల వల్ల తెలుస్తున్నది. విషాదకర సంఘటనలు జరగటం మద్రాసు రాష్ట్రానికిమాత్రం కాదు. రాష్ట్రంలో జరుగుతున్నట్టు తెలుస్తున్నది కనుక నా నిరాహారదీక్షను కొనసాగిస్తున్నాను"

### వినోబాభావే సూత్రానికి ముఖ్యమంత్రుల సమ్మతి

పౌనగర్ (వార్ధా), ఫిబ్రవరి 15

భాషా సమస్య పరిష్కారానికై శ్రీ వినోబాభావే సూచించిన త్రిసూత్ర పథకానికి అంగీకారం తెలియజేస్తూ ఏడుగురు ముఖ్యమంత్రులదాకా సుందిఇక్కడికి టెలిగ్రాములుదంటాయి మద్రాసు, కేరళ, ఉత్తరప్రదేశ్ మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్ మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ముఖ్యమంత్రులు ఈవిధంగా టెలిగ్రాములు పంపారు.

వినోభావే పథకానికి ముఖ్యమంత్రులందరూ అంగీకరించినట్లు నేటి ఉదయం సంపాదకులకు తెలియజేశారు

వినోభావే ప్రతిపాదించిన త్రిసూత్ర కార్యక్రమాన్ని అంగీకరిస్తూ గుజరాత్, పుదుచ్చేరి అస్సాం, ఒరిస్సా, మైసూరు ముఖ్యమంత్రులు కూడా వినోబాకు తమ సందేశం పంపారు. వెంటనే ఆయనను నిరాహార వ్రతాన్ని విరమించవలసిందిగా అర్థిస్తూ దాన్ని. కేరళ ప్రభుత్వం తరపున గవర్నర్ హోదాలోవున్న శ్రీ ఎస్ చైన్ వినోబాభావే త్రిసూత్ర ప్రతిపాదనలకు అంగీకారాన్ని తెల్పుతూ తంతిపంపారు.

### దీక్ష విరమించాలని భావేకు సాదిక్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15

నిరాహార దీక్షను విరమించవలసి దిగా కోరుతూ కాశ్మీర్ ప్రధాని శ్రీ జి యమ్ సాదిక్ నేడు ఆచార్య వినోబా భావేకు తంతిని పంపారు

ఆయన తన సందేశంలో ఈ విధంగా పేర్కొన్నారు.

నా తరపున, కాశ్మీర్ ప్రభుత్వం తరపున ప్రజల తరపున నిరాహార వ్రతాన్నివిరమించవలసి దిగా అభ్యర్థిస్తున్నాను హింసాపరత్వం జరగకుండా అవటానికి, భాషా సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించటానికి మీకు అవలంబించవలసిన పద్ధతిని వెల్లడించిన అభిప్రాయాలను మేము బలపరుస్తున్నాము"

### ఈరోడ్ న్యాయవాదుల సమావేశం

కోయంబత్తూరు ఫిబ్రవరి 16

కోయంబత్తూరుకు 60 మైళ్ళ దూరంలోని ఈరోడ్‌లో పట్టణ న్యాయవాదుల సంఘ సమావేశం నిన్న జరిగింది.

తిరుపూర్‌లో ప్రదర్శకులచే సజీవదహనం చేయబడినఇద్దరు పోలీసు పోలీసు ఇన్‌స్పెక్టర్ల కుటుంబాలకు ఈ సంఘం హృదయపూర్వక సానుభూతిని వ్యక్తంచేస్తూ తీర్మానించారు

హిందీ సమస్యపై తమ సదుపుకు రాజీనామా యిచ్చిన కేంద్ర మంత్రులు శ్రీయుతులు ఏ. సుబ్రహ్మణ్యం, అలగేశన్‌లను అభినందిస్తూ మరో తీర్మానం కూడా ఆమోదించింది.

### ఎర్నాకుళంలో పోలుసభ నిరసన

ఎర్నాకులం, ఫిబ్రవరి 16

గతరాత్రి ఎర్నాకులంలో జరిగిన పోలుసభలో హిందీని అధికార భాషగా చేయటాన్ని నిరసిస్తూ తీర్మానం చేయబడింది

భారతదేశంలో మైనారిటీ ప్రజలు మాతృమే మాట్లాడుతున్న హిందీ భాష, ఇంగ్లీషు వలె అభివృద్ధి చెందలేదని తీర్మానంలో పేర్కొనబడింది.

హిందీ ప్రాంతాల ప్రజలకు భాషాసమస్యపై నెహ్రూ ఇచ్చిన వాగ్దానాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగాన్ని సవరించాలనికోరింది

హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని అసరాగా

# భాషాసమస్యపై కామరాజ్, శాస్త్రి చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేటి రాత్రి ఇక్కడ సమావేశం జరిపారు

మద్రాసులోను పొరుగు రాష్ట్రాలలోను జరుగుతున్న పరిణామాలను గురించి, భాషా సమస్యపై హిందీయేతర ప్రజానీకానికిగల అపోహలను తొలగించడానికి తీసుకోవలసిన తక్షణ దర్యలను గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

తదనంతరం శ్రీ కామరాజ్ హోం మంత్రి శ్రీ నందాతో కూడా భాషాసమస్యపై చర్చ జరిపారు.

శ్రీ సుబ్రహ్మణ్యంకూడా నేటిరాత్రి విడిగా శ్రీ కామరాజ్‌ను కలుసుకొని సంభాషించారు.

శ్రీ కామరాజ్ నేటి సాయంత్రం జిక్కడకు చేరగానే శ్రీయుతులు సంజీవరెడ్డి అతుల్య ఘోష్‌లు ఆయనను కలుసుకొని సంభాషించారు నేటి రాత్రి తిరిగి వీరిద్దరూ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం జరిపారు ఈ చర్చల్లో హోం మంత్రి శ్రీ నందా కూడా పాల్గొన్నారు.

### శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

తరువాత శ్రీ సంజీవరెడ్డి పత్రికావిలేకరులతో మాట్లాడుతూ, హిందీ యేతర ప్రజానీకం కోరినదాకా ఇంగ్లీషు సహాయకంగానే కొనసాగుతుందన్న నెహ్రూ హామీలకు పట్టబద్ధ హామీ కావాలని దక్షిణాది రాష్ట్రాలు భావిస్తున్నాయని అన్నారు. పార్లమెంటులో తీర్మానించడం ద్వారాగానీ, లేదా అధికార భాషా చట్టాన్ని సవరించడంద్వారా గానీ, అధికారభాషపై కొత్తవిధాన ప్రవేశపెట్టడంద్వారా గానీ ఈ మూడు విధాలుగా దానిని సాధించ వచ్చునని ఆయన అన్నారు

ఇంగ్లీషు భాష ఒక్కటే అధికార భాషగా వుండాలన్న వారి వాదనలను తాను బలపరచలేనని ఆయన అన్నారు. "హిందీ రాష్ట్రాలు ఏమిచేయాలో చెప్పే అధికారం నాకులేదు' అనికూడా అన్నాడు.

తమ సంభాషణల వివరాలను పాత్రికేయులకు తెలియజేయడానికి శ్రీ కామరాజ్, శ్రీ సుబ్రహ్మణ్యం ఇరువురూ నిరాకరించారు.

మద్రాసు రాష్ట్రంలోను, పొరుగు రాష్ట్రాలలోను సంభవించిన పరిణామాలను దృష్టిలోవుంచుకొని భాషా విధానంపై చర్చలు జరపడానికి ముఖ్యమంత్రుల సమావేశానికి ముందే శ్రీ కామరాజ్ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశ పరుస్తారని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. సమావేశం తేదీ నిర్ణయించవలసివుంది. ఈ సమావేశం ముఖ్యమంత్రుల సమావేశానికి ముందురోజు జరగవచ్చునని తెలుస్తున్నది.

దీనికిముందు శ్రీ కామరాజ్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం మద్రాసులో పరిస్థితి అదుపులో వుందని చెప్పారు.

# కలకత్తా అసెంబ్లీ భవనం ముందు ప్రదర్శనలు

కలకత్తా, ఫిబ్రవరి 15

కలకత్తాలో శాసనసభా భవనం ముందు, రాజభవనం ముందు వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులునేడు హిందీ వ్యతిరేకప్రదర్శనలు చేశారు

తరువాత ప్రదర్శకులు సభ జరిపి అధికార భాషాసమస్యపై తీర్మానం ఆమోదించారు. తీర్మానం ప్రతిని ముఖ్యమంత్రికి, అయన గవర్నర్ అసిస్టెంటుద్వారా అందజేశారు.

తగు సమయంకోసం వేచివుండకుండా కొందరపాటుతో ఇంగ్లీషు స్థానే హిందీని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ ధర్యను ఈ తీర్మానంలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ధర్య దేశ సమైక్యతకే ప్రమాదం తెచ్చిపెట్టేదనిభావ ఇందులో విమర్శించారు.

# హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని తాము బలపరచలేదటు

## దక్షిణ భారత మిల్లు యజమానుల సంఘ ప్రకటన

కోయంబత్తూరు, ఫిబ్రవరి 15

మద్రాసు రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఉద్యమ సమయంలో కొందరు మిల్లుయజమానులు దౌర్జన్య ధర్యలకు, హింసా కార్యక్రమానికి ప్రదర్శకులను రెచ్చగొట్టారనేవార్త అసత్యమని దక్షిణభారత మిల్లు యజమానుల సంఘం నేడిక్కడ ప్రకటించింది.

మిల్లు యజమానులు హింసాధర్యలను రెచ్చగొట్టారని మద్రాసు ముఖ్యమంత్రి గత వారంలో చేసిన ప్రకటనను వివరించవలసిందిగా శ్రీ భక్తవత్సలం కల్పుకొని కోరేందుకు నల్లుగు సభ్యులతోఏర్పడిన కమిటీని సంఘం ఎన్నుకొన్నది.

మద్రాసు ముఖ్యమంత్రి ఇటీవల చేసినప్రకటనకు మిల్లు యజమానుల సంఘం వివరాలు వ్యక్తం చేసింది

డి యం. కె పార్టీ, మిల్లు యజమానులు కొందరు, పోటీపార్టీ, హిందీ వ్యతిరేక ఉద్యమ సందర్భంగా దౌర్జన్య ధర్యలను రెచ్చగొట్టారని ద్రాసు ముఖ్యమంత్రి గతవారంలో ప్రకటించారు.

దేశంలో త్వరితగతిని పారిశ్రామికాభివృద్ధి సాధించాలని, దేశ శాంతి భద్రతలను కాపాడాలని తాము ఆకాంక్షిస్తుండగా తమపై విద్వేషపంతులైన మద్రాసు ముఖ్యమంత్రిలాంటివారు ఇలాంటి తొందరపాటు అభిప్రాయాలను వెల్లడించడం దురదృష్టకరం అని యజమానుల సంఘం తమ ప్రకటనలో పేర్కొన్నారు

హిందీ

# రేడియో

గురువారం, ఫిబ్రవరి 18
శక 1886 ★ మాఘ 29

## విజయవాడ

347.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం; ప్రసార విశేషాలు; 6-40 అం. వా: 6-45 భక్తి రంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తె. వా: 7-15 భక్తిరంగం, 7-30 నాదస్వరం; 8 00 అం. వా: 8-15 ప్రాంజలి; 8-30 కావలి లోగిలాలు; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 లలితసంగీతం. 11 45 మాధ్యమిక పాఠశాలలకు: 12-15 వార్తలు-వాళ్ళకు, 12-30 హై రిలే: 1-00 నాదస్వరం 1 30 గానసుధ: 1.40 హిం. వా: 1-50 తె వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 గ్రామస్థులకు, 7-00 తె. వా, 7-15 గ్రామస్థులకు; 7-30 ఫిల్మ్‌సంగీతం; 7-45 మ రిలే; 8-30 ధి రిలే; 8-45 లలితసంగీతం 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం వా: 9-15 అంగ్లమును; 9-25 విరామ సంగీతం; 9-30 కవితాగోష్ఠి - పాల్గొనువారు: దాసి బసవయ్య, భవకుదరం వెంకటాచార్యులు, జ్ఞానానందకవి, 10-00 సంగీత రూపకమునుండి పాటలు, నవళక్తి: 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన

## హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని-వి. రిలే; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా: 7-15 సంకీర్తనం - భక్తి పాటలు; 7-30 గానమంజరి; 7-45 సంగీతకేళి, 8-00 అం. వా: 8-15 వి. వలె: 8-30 వి. వలె, 9-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 11.45 వి. రిలే, 12-15 హై. వి. వలె: 12-30 కార్మికులకు: 1 00 స్త్రీలకు (ఉర్దూ): 1-30 చిత్రసీమ; 1-40 హిం. వార్తలు; 1-50 తె. వా: 2-00 సుగంధసంగీత్, 2-10 ఉ.వా: 2-20 విలాయత్ హుస్సేన్‌ఖాన్; 2 30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము; 6-20 హై. వి.వలె: 7-00 తె. వా: 7-15 హై. వి. వలె; 7-45 మ రిలే; 8-30 ధి. రిలే; 8-45 మీరా బైనర్జీ. 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఉ.వా: 9-30 వి. రిలే 10-00 వేణువు; 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

## హైదరాబాద్ - బి

## కడప

285.5 మీ (1180 కిలోసై)

## విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (8355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె: 7-45 సమాప్తి

60.12 మీ (4990 కిలోసై.)

8-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి:

42 02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11-45 హై ఎ. వలె: 12-15 లలితసంగీతం: 12-30 హై. ఎ. వలె: 1-00 వేణువు. 1 30 హై. ఎ. వలె: 2-10 వీణ, 2-30 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు: 7-30 హై ఎ వలె: 8-30 పాకాల సి. నీలావతిరావు ప్రవచనం: 7-40 విరామ సంగీతం: 7-45 హై. ఎ. వలె: 8-30 వేణువు: 8-55 హై. ఎ. వలె: 9-15 ధి రిలే: 9-30 హై. ఎ. వలె: 10-00 వేణువు: 10-30 హై ఎ. వలె: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

## మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 సంగీత మంజరి: 7-30 వయోలిన్: 8-00 అం వా: 8-15 ప్రసార సమాప్తి.

4190 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12 30 మాధ్యపాఠశాలలకు: 1-00 వి. హేమతకల్యాణి: 1-30 అం. వా: 1-40 గీత మంజరి: 1-50 తె. వా: 2-00 మధురగీతం: 2-10 ఉన్నత పాఠశాలలకు: 2.40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం. వా: 6-05 మ.ఎ.వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు: వాణిజ్య వార్తలు. అంగ్లం: 6-30 కార్యక్రమ వివరణ-తమిళం: 6-35 వయోలిన్: 7-00 తె. వా: 7-15 వీణ, క్లారినెట్: 7-30 వి. హేమ కల్యాణి: 7-45 రాగం, తానం, పల్లవి: తిరుప్పాంబురం ఎన్. శివసుబ్రహ్మణ్యపిళ్ళై (తరుచ్చి రిలే): 8-30 శ్రోతలు కోరిన పాటలు: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా 9-15 ఆంగ్ల మ సు: 9-30 సంగీతామృతం: 10-30 అం. వా: 10-35 వాతావరణసూచన, సమాప్తి- జన గణ మన

"Account Test - Executive officers, Part I, II, P.W.D & Zilla Parishad tests - Postal Tuition offered - prospectus Free-Apply Account Test Institute, Madras-8"

# చిలకలూరిపేట పొగాకు కంపెనీ ఉద్యోగుల సమ్మె

చిలకలూరిపేట, ఫిబ్రవరి 16

గుంటూరుజిల్లా చిలకలూరిపేట కందిమళ్ళ రామమూర్తి, కందిమళ్ళ రామయ్య పొగాకుకంపెనీ ఉద్యోగస్థులు తమ కోర్కెల సాధనకై ఈ రోజునుండి సమ్మె ప్రారంభిం దాడు. వ్యాయామయుతమయిన తమ కోర్కెలు తీర్చవలసిందిగా మేనేజ్‌మెంటుతో. వారు జరిపిన సంప్రతింపులు విఫలమైనకారణంగా ఈ రోజునుండి ఆ కంపెనీలోని దాదాపు 60 మంది ఉద్యోగులు విధిలేక సమ్మెకు దిగారు.

వారి కోర్కెలు ఇవి. (1) 1984 సంవత్సరంలో ఇస్తున్న జీతాలమీద 20 శాతం జీతం పెంచాలి (2) గుంటూరు కంపెనీలో కడువత్యం ఇంటిఅద్దెకు ఇస్తున్నట్లుగానే ఇక్కడ స్టాఫ్‌కి ఇవ్వాలి. 3) గుంటూరులోని ఎక్కువ కంపెనీలలో గ్రాట్యుటీ అమలు పరచుతున్న విధంగా ఇక్కడ కంపెనీలో కూడా అమలుపరచాలి; 4, వరుసగా 3 వీజనుల నుండి పనిచేయున్న స్టాఫ్‌ను ఆ యా పోస్టులలో ఖాయం చేయాలి సీజను ఉద్యోగులకు కనీసం 8 నెలలు ఉద్యోగ వసతి ఏర్పరచాలి 5, పర్మినెంటు ఉద్యోగస్తులకు 2 నెలల జీతం సిక్‌లీవ్ జీతంతో సహా ఇవ్వాలి. కాంట్రాక్టు స్టాఫ్ కి కొంత విశ్రాంతి నిర్ణయించాలి, (8) పర్మినెంటు స్టాఫ్‌కు సంవత్సరమునకు 28 రోజులు పెయిడ్ ఇవ్వాలి కాంట్రాక్టు ట్రాన్స్‌ఫర్‌పై బ్రాంచీలలో పని చేయు స్టాఫ్‌కు రోజు భత్యం 5 రూపాయలు ఇవ్వాలి. (7) ప్రావిడెంటు స్కీము అమలు పెట్టాలి (8) మొత్తం రాబడిలో 1/4 వంతు బోనస్ ఇవ్వాలి (9) మెకానికల్ సెక్షన్ అపీసు శుభ్రపర్చు, మార్కర్లు, డ్రైవర్స్, వాచ్‌మెన్‌లకు సంవత్సరమునకు నాలుగుజతల యూనిఫారం ఇవ్వాలి.

# కైరాన్ హత్య కేసు సందర్భంలో ఒక లారీడ్రైవరు అరెస్టు

జలంధర్, ఫిబ్రవరి 15

పంజాబు మాజీ ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ హత్య కేసు సందర్భంలో పోలీసులు నిన్న అజిత్‌సింగ్ అనే లారీ డ్రైవరుని జలంధర్‌లో అరెస్టు చేశారుతన. కేసు దర్యాప్తుచేస్తూన్న ప్రత్యేక అధికారుల ఉత్తరువుపై ఈ అరెస్టు జరిగింది, కైరాన్ హత్య జరిగిన రాయ్ గ్రామానికి అజిత్‌సింగ్‌ని తనిఖీకోసం తీసుకు వెళ్లారు.

# అమెరికా యుద్ధ నౌకల దహనం

## ఉత్తర వియత్నాం జలాల్లో అక్రమంగా ప్రవేశించినందుకు

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 15

ఉత్తర వియత్నాం జలాల్లో అక్రమంగా ప్రవేశించిన రెండు అమెరికా యుద్ధనౌకలను ఉత్తర వియత్నాం సైన్యం తగులబెట్టిందని నేడు హనోయ్ రేడియో ప్రకటించింది.

ఈ అమెరికా యుద్ధనౌకలు క్యాంగ్ బిన్ రాష్ట్రంలో ఉత్తర వియత్నాం నదీజలాల్లో అక్రమంగా ప్రవేశించాయి

అమెరికా ఎడతెరిపిలేకు దాడులు సాగిస్తున్న కవ్వింపు చర్యలపట్ల అంతర్జాతీయ కమిషన్‌కు విరసన తెలిపినట్లుకూడా ఈ రేడియో ప్రకటించింది.

అమెరికావారూ, దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వమూ అనుసరిస్తున్న కవ్వింపు చర్యలను తక్షణం ఆపదలచేసేటట్లు చూడవలసినదిగా అంతర్జాతీయ కమిషన్‌ను ఉత్తర వియత్నాం కోరింది.

# చైనా నదీజలాల్లో అమెరికా యుద్ధనౌకల ప్రవేశం

## చైనా హెచ్చరిక

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 14

అమెరికా యుద్ధనౌకలు ఫిబ్రవరి 12, 13 తేదీలలో తమ సరిహద్దుల్లోని వుక్సీన్ రాష్ట్రంలోని జలాలలో రెండు సార్లు ప్రవేశించాయని చైనా గతరాత్రి పేర్కొన్నది.

ఈ లాంటి కవ్వింపు చర్యలకు తలపడితే సహించబోమని పెకింగ్‌లోని ప్రభుత్వ ప్రతినిధి అమెరికా ప్రభుత్వాన్ని హెచ్చరించారని నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

# శ్రీ శాస్త్రి - సిరిమావో ఒప్పందం అమలు

## శ్రీ లంకా ఫ్రీడమ్‌పార్టీ ఎన్నికల ప్రణాళిక వాగ్దానం

కొలంబో ఫిబ్రవరి 15

శ్రీ లంకా ఫ్రీడమ్‌పార్టీ ఈ ఎన్నికలలో అధికారానికి వస్తే ఏం హళ భారతీయుల సమస్యమీద శ్రీ శాస్త్రి- శ్రీమతి సిరిమావోల ఒప్పందాన్ని వెంటనే అమలు జరపడానికై ఇతోధిక దర్యాప్తు తీసుకొంటుందని ఆ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో చెప్పింది

శ్రీ లంకా ఫ్రీడమ్ పార్టీ నాయకురాలు శ్రీమతి బండారు నాయకే సింహళ ఎన్నికలలో పాల్గొంటున్న పార్టీలలో ప్రణాళికను ప్రకటించిన పార్టీ ఇది రెండోది. మొదటిదయిన యునైటెడ్ నేషనల్‌పార్టీ కొద్దివారాల క్రితం అది ప్రకటించిన ప్రణాళికలో సింహళ భారతీయుల సమస్యను ఎత్తుకోలేదు

భారతదేశానికి వెళ్ళిపోయే తోట కార్మికుల స్థానే పనిచేయడానికై సింహళీయులకు శిక్షణ ఇవ్వబడుతుందని ఫ్రీడం పార్టీ ప్రణాళిక వివరిస్తూంది

అంతర్జాతీయ వ్యవహారాల ప్రవక్తి పై ఆ ప్రకటనలో ఇల్లా వుంది

"ప్రమాద శాంతిని వర్ధిల్ల చేయడానికై ప్రస్తుత ప్రభుత్వం మాదిరిగానే సింహళం రెండు కూటములకూ దూరంగా వుంటుంది అన్ని దేశాలతో స్నేహ సంబంధాలను కొనసాగిస్తుంది.'

స్వాతంత్ర్య పరిరక్షణకూ, ప్రజల అభ్యున్నతికీ మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరుస్తామనీ దేశావసరాలకు అనుగుణంగా రాజ్యాంగ, దటాన్ని సవరిస్తామనీ ప్రణాళిక వాగ్దానం చేసింది.

వివాదాస్పదమైన భాషాసమస్యమీద అధికారభాషాదట్టాన్ని తమిళభాషాదట్టాన్నిపూర్తిగా అమలుజరిపేటందుకు చర్యలు తీసుకొనుటకు ప్రణాళికవాగ్దానంచేసింది అధికారభాషగాసింహళం వుంటుంది. అవసరమైన పద్ధతిలో తమిళం వాడడానికి ఏర్పాట్లు చేస్తారు ఈ పద్ధతి ఉత్తరులకూ అంగీకారం అయ్యేవిధంగా, రెండు కాలువలూరా పారుదల సౌకర్యంతో మెలిగేటందుకు తోడ్పడేటట్లు అమలుజరప బడతా యన్నారు.

ఇతర మతాలవారికి ఆరాధనస్వేచ్ఛ ఇస్తూనే బౌద్ధమతానికి తదుచితమైన మర్యాద స్థానం ఇవ్వబడుతుందని ప్రణాళికలో చెప్పారు

అత్యవసర వస్తువుల దిగుమతులను

# పార్టీ మెమొరాండం

(2వ పేజీ తరువాయి)

త్రాన్నిగానీ మరో విధమైన రక్షణనుగానీ స్వీకరించరాదనే విధానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా సమర్థిస్తూవుంది మీరూ, మీ ప్రభుత్వ ప్రతినిధులూ యీ విధానాన్నే పునరుద్ఘాటిం-నందుకు మేమసంతోషిస్తున్నాం. అయితే యీ విధానాన్ని అనుసరించడంలో కొన్ని సందర్భాలలో పూగినలాడడం జరిగిందని మేము అభిప్రాయపడుతున్నాం దుర్గాపూర్‌లో యీ విధానాన్ని "ప్రస్తుతానికి" అనుసరిస్తామని చెప్పారు ఆ విధంగా చెప్పడంద్వారా మున్ముందు యీ విధానాన్ని మార్చిం జూస్తున్న అభివృద్ధి నిరోధక శక్తులకు అవకాశం కల్పించారు అణ్వస్త్ర రాజ్యాలనుండి పొందే హామీలంటూ కొందరు ప్రభుత్వ ప్రతినిధులు చేస్తున్న ప్రకటనల ధోరణి కూడా ఆందోళన కలిగించే విధంగా వుంది. లండన్ వెళ్ళినప్పుడు మీరు అలాంటి రక్షణ గానీ, హామీగానీ యేమీ కోరివుండలేదని మీరు ప్రకటించారు. అయితే అమెరికాలోని భారత ప్రభుత్వ రాయబారి గతవారమే భారతదేశం అలాంటి హామీలకోసం అడిగిందనీ సమాధానంకోసం ప్రతీక్షి చుతూ వుందని చెప్పారు.

ఈ విషయంలో పూగినలాట అభివృద్ధి నిరోధక శక్తులకు మాత్రమే ప్రయోజనకర మౌతుందని మా పార్టీ అభిప్రాయం అణుబాంబోసం, అణువ్రతం కోసం బాట పాగిస్తున్న దుష్ప్రచారానికే అది తోడ్పడుతుంది తద్వారా ఆ శక్తులు అలీన విధానాన్ని వమ్ముచేసి, మన దేశాన్ని సామ్రాజ్యవాద సైనిక ఒప్పందాలలోనికి తడ్డు గోసుతున్నవి.

అందుకని అణుశక్తిని శాంతి యుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించడం జరుగుతుందనీ. అణ్వస్త్రాలను ఎన్నటికీ తయారు చేసేవిలేదనీ అణువ్రతం హామీల వంటి ప్రతిపాదనలను తిర్కస్కరిస్తున్నామనీ. భారత ప్రభుత్వం మరో సారి తన విధానాన్ని పునరుద్ఘాటించడం అవసరమని నా సూచన.

## మలేషియా వివాదం

మలేషియా - ఇండోనీషియా వివాదం గురించిన ప్రభుత్వ విధానంపైనగూడా మేము కొంత విమర్శచేయవలసివుంది. మలేషియాలో యిప్పటికీ బ్రిటిష్ సైన్యాలూ, సైనికస్థావరాలూ వున్నవనేది నిర్వివాదాంశం సామ్రాజ్యవాద సైనికబలగాల ఉనికే అరంగంలో ఉద్రిక్తతలకు ప్రధాన కారణం.

భారత ప్రభుత్వ విధానం ఇండోనీషియాకు ప్రతికూలంగా మలేషియాను సమర్థించే విధంగానే కన్పట్టుతూవుంది (అక్కడ బ్రిటిష్‌వైనిక స్థావరాలున్నవి ప్రవంద మంతటా సామ్రాజ్యవాద వ్యతిరేకశక్తులు మలేషియాను బ్రిటిష్ నయావలసవాదపు దుర్గ గా పరిగణిస్తున్నవి).

ఆసియా - ఆఫ్రికాఖండాల్లోని సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులనుండి భారతదేశాన్ని వేరు పరిచే యీ విధానం పూర్తిగా తప్పు.

మనపై దురాక్రమణ జరిపిన చైనాను దృష్టిలో పెట్టుకొనే మన ఆగ్నేయాసియా విధానాలు పుండాలంటారు. చైనాతో మనకు తగాదా వున్నమాట నిజమే. అయినా ఆసియా ప్రజల స్వాతంత్ర్యంపై దురాక్రమణ గావిస్తున్నది అమెరికా సామ్రాజ్యవాదమేననీ, వారికి బ్రిటన్ తోడ్పాటు వుందనీ మనం మర్చిపోరాదు వియత్నాంను, లావోస్ మన దాని సత్వంలో ముంచేటందుకు అమెరికన్ సామ్రాజ్యవాదులకు తోడ్పడ్డం ద్వారాగానీ సింగపూర్ మలేషియాలను తమ ఆధీనంలో వుంచుకోవడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు తోడ్పడ్డంద్వారాగానీ, మనం చైనా దాడిని త్రిప్పికొటలేము అట్రో ఆసియా దేశాల సంమీళితమూ, మనస్వతంత్ర సమైక్యతాయిచే మన స్వాతంత్ర్యానికీ, దేశాభివృద్ధికి విజయమైన హామీ నివ్వగలవు.

వలస, నయావలస వాదాలపై పోరాడుతున్న దేశాల ప్రజలతో సంమీళనాన్ని పెంపొందించుకునేటందుకు మరింతపటిష్టమైన విధానం అనుసరించాలి. ఈ విషయంలో యిప్పటికే చాలా పూగిన లాట కన్పిస్తున్నది అందువల్ల మన దేశానికి తీవ్రమైన అప్రతిష్ఠ కల్గుతూవుంది. మీరు స్వయంగా కైరోలో యీ సూత్రాన్ని ఆమోదించారు అయితే తదా చరణలోనూ విలకడ లోపిస్తున్నది ఆర్థిక, విదేశాంగ విధానాలకు పూర్తిగా వేరు పరచివుండడం సాధ్యం కాదనేది జగద్విదితం

## అవినీతి నిర్మూలన

అన్నిరంగాలకూ వ్యాపించివున్న అవినీతి మరొక ప్రధాన సమస్య. మీ ప్రభుత్వం ఇటీవల అవినీతిని అదుపులోకి తెచ్చేటందుకు తీసుకున్న కొన్ని చర్యలను సమర్థించడ వలసిందే అయితే ఆ చర్యలు అంతగా పరిణమిస్తాయని మేము భావించడంలేదు. అవినీతి అనేది వ్యక్తులకు సంబంధించిన నైతిక సమస్యకాదు క్రింది స్థాయిలో వుండే వ్యక్తులు పెట్టుబడిదారీ విధానం అమితవేగంతో అభివృద్ధి చెందుతూ వుండటాన్ని ఆధారంగా చేసుకొని కొద్ది సంవత్సరాల్లోనే కుబేరులవుతున్నారు ప్రభుత్వాధికారం తోడ్పాటుతోనూ ప్రభుత్వఖజానాలను కొల్లగొట్టి సాధారణప్రజల ప్రయోజనాలను నమసరిచి తమ సంపదలు పెంచుకుంటున్నారు అని చూపిస్తూ మంత్రులూ వారివారూతాముఆవర్గంతోచేరిపోవ ప్రలోభపడుతున్నారు పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రోత్సహించ నారంభించినందువల్ల ఇవి తప్పని సరి. గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధే యీ అవినీతి పెరుగుదల అంతటికీ మూలం, ఆ వర్గం తన వర్గ ప్రయోజనాల సాధనకు అనువుగా యావత్తు రాజ్యాంగ యంత్రాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఈ సమస్యను గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థకు సంబంధించిన సంక్షోభమని గుర్తించి తీరాలి

అంతే తప్ప అదేదో నైతిక సమస్య అని యేవేవో సంస్కరణలతో సంతృప్తిపడిలాభం లేదు అందుకని రాజ్యాంగాధికార కేంద్ర స్థానాల్లోవున్న వారి వ్యక్తిగత అవినీతిపై జరిపే పోరాటాన్ని గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థపై జరిపే పోరాటంతో సమన్వయించాలి. ఈ కృషిలో మాపార్టీ పూర్తిగా మీకు అండగా నిలుస్తుంది. గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థపై ప్రజామోదంతో జరిపే ప్రజా పోరాటంలో యీఅవినీతి నిర్మూలనను జతపరచాలి.

దేశప్రయోజనాలనూ, ప్రజల్ప్రయోజనాలనూ కాపాడేటందుకు పోరాడుతూనే మాపార్టీ ఆహార తదితర పరుకులకొరతలను నివారించేటందుకు అధికోత్పత్తి సాధనకు గూడా తన తోడ్పాటు అందిస్తుంది. సామాన్య ప్రజలయిబ్బందులు వారి అసంతృప్తి నివారించాలంటే ప్రభుత్వంమేమీజిల్లా స్థిలోనూ పాంచిన విధమైన తర్కలు అమలుజరపాల్సి వుంటుంది అవిధంగా చేయగలదనే ఆశిస్తున్నాం.

పంచాయతీరాజ్ వ్యవస్థను అధ్యయనం చేసేటందుకు కాశ్మీర్ ప్రతినిధులు విజయవాడ వచ్చారు.

# మేనేజిమెంటు శిక్షణ మహాసభ

## చింతామణి దేశముఖ్ ప్రసంగం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

మేనేజిమెంటు శిక్షణ, అభివృద్ధి గురించి చర్చించడానికి రెండు రోజులపాటు జరుగుతున్న మహానగర నేడిక్కడ పరిపాలనా నిర్వహణోద్యోగుల శిక్షణాసంస్థలలో ప్రారంభమైంది కళాశాల పరిపాలకుల రైజ్‌కార్ శ్రీ చింతామణి దేశముఖ్, సభను ప్రారంభించుతూ వివిధ స్థాయిలలో పరిపాలన, వ్యాపారం, మున్నగు అనేక విషయాలను నిర్వహిం-డగల వారికొరత నేడు ఎక్కువగా ఉందనీ, అనేక రకాల శిక్షణా కోర్సులు తయారై పునరుక్త మవుతున్న సందర్భాలు కూడా ఏర్పడుతున్నాయనీ అన్నాడు ఈ విషయంలో పరిశోధన జరగడం ఎంతో అవసరమని అన్నారు.

ఇంగ్లండులోని పరిపాలనా నిర్వహణ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ నాయర్‌హాల్ ఇట్టి విషయాలపైపరిశోధన ఎంతోఅవసరమన్నారు. అభివృద్ధి పొందుతున్న ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామిక సంస్థల నిర్వహణను మెరుగుపరచడం కొరకు నూతన విధానాలను అభివృద్ధి చేయడం అవసరమన్నారు.

ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ దాస్‌గుప్తా మాట్లాడుతూ సిద్ధాంతాలు సూత్రాలు గురించిన పరిజ్ఞానానికి పరిశ్రమలకు మధ్య నేడున్న అంతరాన్ని పూర్చాలనీ, పారిశ్రామిక సంస్థల నిర్వహణానుభవం కలవారు కూడా అధ్యాపకులుగా ఉండవలసిన అవసరం ఉన్నదన్నారు

# ఆంధ్రప్రదేశ్‌కు పొటాషియం సల్ఫేట్

## మూడు వేల టన్నుల కేటాయింపు

హైదరాబాద్ ఫిబ్రవరి 16

ఆంధ్రప్రదేశ్‌కు మూడువేల టన్నులు పొటాషియం సల్ఫేట్‌ను కేటాయించడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలో నిన్న కొన్ని దిగుమతి సంస్థలూ, ప్రభుత్వోద్యోగులూ, భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి జరిపిన సమావేశంలో ఇది నిర్ణయం అయింది.

జూన్ 1 వ తేదీ నాటికి అరీదు నిర్ణయిస్తారు. విభిన్న ప్రదేశాలలోని వ్యవసాయ శాఖవారి స్టోర్సు ద్వారా పరుకును రైతులకు అందజేస్తారు జూలైలో పరుకు విడుదల చేస్తారు పొగాకు, ద్రాక్షపొలాలకు తీవ్రపు పునర్వినియోగిస్తుంది దాన్ని వుపయోగించే కాలం జూలైయే. (పి. వి)

# ప్రపంచ ద్రవ్యమారకానికి తిరిగి బంగారం ప్రమాణం

## డిగోల్ సూచనకు సోవియట్ పార్టీ పత్రిక ప్రావ్దా అనుకూలత

మాస్కో, ఫిబ్రవరి 15

ప్రపంచ ద్రవ్యమారకానికి ప్రస్తుతం ప్రాతిపదికగా ఉన్న అమెరికా డాలరుస్థానే తిరిగి బంగారాన్ని ప్రమాణంగా తీసుకోవాలన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగోల్ సూచనకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక' ప్రావ్దా' తన అనుకూలతను తెలియజేసింది

ఫిబ్రవరి 4 వ తేదీన జరిగిన పత్రికా గోష్ఠిలో అధ్యక్షుడు డీగోల్ ఈసూచనచేశారు.

'ప్రావ్దా' తన వ్యాసంలో ఈ సూచన నిస్సంశయంగా చాల అవసక్తి దాయకమైన రాజకీయ పరిణామాలను తీసుకు రాగలదని తెలియ జేసింది.

చైనాతోసహా అయిదు అగ్రరాజ్యాలసమావేశం జరపాలనీ జరాపనిర్మాణంలో మార్పులు తేవాలనీ, డీగోల్ చెప్పిన విషయంపై వ్యాఖ్యానించుతూ, 'నేడు అత్యవసరంగా కావలసింది జరాప విధానలను అచ్చితంగా పాటించడమే'నని ప్రావా తెలియజేసింది.

# శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కొత్త కోర్సులు

## నాలుగవ ప్రణాళికాకాలంలో

తిరుపతి, ఫిబ్రవరి 15

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కొత్తగా కెమికల్ ఇంజనీరింగ్, అర్కియాలజీ, రేడియేషన్ విభాగాలను నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభించ తలపెట్టారని, ప్రస్తుతం ఉన్న పోస్టు-గ్రాడ్యుయేట్ విభాగాలను కూడా విస్తరించ చేయగలరని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ - ఛాన్సలర్ శ్రీ పి. వి వామనరావు నిన్న ఇక్కడ జరిగిన స్నాతకోత్సవం సందర్భంలో విశ్వవిద్యాలయ నివేదికను సమర్పిస్తూ తెలియజేశారు.

ఈ స్నాతకోత్సవం సందర్భంలో 1945 మందికి డిగ్రీలను యివ్వటం జరిగింది.

# బాలబాలికల విద్యలో వ్యత్యాసం

## తొలగాలని శ్రీ చాగ్లా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

దేశంలో బాలబాలికల మధ్య విద్యా విషయంలో నేడున్న వ్యత్యాసాన్ని సాధ్యమైనంత మేరకు నాలుగో ప్రణాళికా కాలంలోనైనా తగ్గించేందుకు ప్రయత్నించాలని కేంద్రవిద్యా మంత్రి శ్రీ యం. సి. ఛాగ్లా నేడిక్కడ మహిళా విద్యాసమితి వార్షిక సభను ప్రారంభిస్తూ చెప్పారు.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ శిశి సుందరం కేరళ సందర్శించారు. మధ్యంతర ఎన్నికల యేర్పాట్లను చూచారు.

# పశుగ్రాసం అభివృద్ధి చేయడానికి రు 20 కోట్లు

## నాల్గవ ప్రణాళికలో కేటాయిస్తారట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

నాల్గవ ప్రణాళికలో పశుగ్రాసం అభివృద్ధి చేయడానికి 20 కోట్ల 63 లక్షలు వ్యయపరచాలని అందనా వేస్తున్నారు ఇందులో రు 11 కోట్ల 3 లక్షలు సబ్సిడీలక్రింద యిస్తారు. రు. 9 కోట్ల 60లక్షలు అప్పులు, అనామతులక్రింద ఇస్తారు.

మేలురకం పశుగ్రాసాన్ని పెంపకం చేయడానికి 50 విత్తనాల కేంద్రాలు, పాదివర్తిమ కేంద్రాలను ఆనుకొని పచ్చికబీళ్ళు అభివృద్ధి చేయడానికి ఈ ధనాన్ని వినియోగిస్తారు.

వివిధ బ్లాకుల్లో కూడా మేలిరకం పచ్చిక బీళ్ళు పెంపొందిస్తారు.

పశువులకు మిశ్రమఆహారాన్ని తయారుచేసే ఫ్యాక్టరీలను కమ్యూనిటీ బ్లాక్‌కు ఒక్కొక్కటి చొప్పున నెలకొల్పుతారు.

కొత్తగా సాగులోకి వచ్చిన ప్రాంతాలలోనూ నదీలోయ ప్రాజెక్టు ప్రాంతాలలోను, పశుగణాభివృద్ధి కేంద్రాలనుకూడా నెలకొల్పుతారు.

# పశ్చిమ బెంగాల్‌లో క్షయవ్యాధి వ్యాప్తి

కలకత్తా, ఫిబ్రవరి 15

పశ్చిమ బెంగాల్ గ్రామీణ ప్రాంతంలో 1940 నుండి క్షయవ్యాధి ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నది.

1940 లో ఒకపాలి, 55-56 లో మరోపాలి తీసిన లెక్కల సమసరించి క్షయ వ్యాధి తీవ్రంగా పోకుతున్నట్లు వెల్లడైనదని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శాసన సభలో వెల్లడించారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికాకాలంలో కలకత్తాలో 2 లక్షల జనాభాకు ఒక కేంద్రాన్ని ఇతర ప్రాంతాల్లో 4 లక్షల జనాభాకొకటి చొప్పున క్షయవిరిత్తులవ్యాధి నివారణ కేంద్రాలను నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించుకొన్నది.

ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ప్రభుత్వ యాజమాన్యాన నడుస్తున్న క్షయ ఆస్పత్రులు 31 ఉన్నాయి ప్రభుత్వ ధన సహాయంతో నడుస్తున్న మరో 37 అనధికార క్షయ ఆస్పత్రులు ఉన్నాయి ఈ ఆస్పత్రులలో మొత్తం 4308 పడకలున్నాయి.






# పెండరు నోటీసు

కృష్ణాజిల్లా- సూతీపేరు తాలూకా, దక్కపల్లి గ్రామపంచాయతీ ఏరియాలో ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకుగాను 22-2-1965 తేదీ సాయంత్రం 3 గంటలవరకు సీలు వేసిన పెండర్లు పదరు గ్రామపంచాయతీ సర్‌పంచ్‌గారిచే గాని, వారి అధికారం పొందినవారిచే గాని తీసుకొనబడును. టెండర్లు చెల్లించని పెండర్లు అంగీకరింపబడవు పెండర్లు అదేరోజు సాయంత్రం గంగ 3.30 నిమిషములకు హాజరైన పెండరుదార సమక్షములో తెరువబడును పెండరు వరతులు, ఎస్టిమేటు వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును

| క్రమ సంఖ్య | పని పేరు | ఎస్టిమేటు మొత్తం | చెల్లించవలసిన డిపాజిట్ |
|---|---|---|---|
| | | రూ. | రూ |
| 1 | రామణక్కపేట వలసవల్లి రోడ్డునుండి చింతల వాగు